నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | డిసెంబర్ 11, 2024 | www.navatelangana.com

జడ్జిగా ఎంపికైన తేజస్విని అభినందించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆంధ్రప్రదేశ్ జడ్జి ఫలితాలలో పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్ మంగ దంపతుల కుమార్తె నూతనగంటి తేజస్విని జడ్జిగా ఎంపిక అయ్యారు. మంగళవారం మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి తేజస్విని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి యువత కూడా విద్యలో తేజస్విని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో డీఎంహెచ్ఓ తనిఖీ


నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మంగళవారం జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్ర రికార్డులు పరిశీలించి,రివ్యూ మీటింగ్ తీసుకున్నారు.రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు అందుతున్న సదుపాయాలు, కిచెన్, ఆహార నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కేస రవి,మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ షాలిని,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు 9,02,899 దరఖాస్తులు

- ఇన్‌స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా లబ్దిదారుల గుర్తింపు
- నల్గొండ జిల్లాలో మొత్తం 4,31,831
- సూర్యాపేట జిల్లాలో 3,09,068
- భువనగిరి జిల్లాలో లక్షా62 వేల దరఖాస్తులు
- కులం,చిరునామా, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫొటో, రేషన్ కార్డు ఉన్నచోటనే ఇల్లు



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల కోసం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 లక్షలా 2 వేలా, 899 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది ప్రారంభంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లకు ఇన్‌స్పెక్షన్ మొబైల్ యాప్ రూపొందించింది.

కులం,చిరునామా, , ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫొటో

ఈ యాప్ ద్వారా దరఖాస్తుదారు బిపిఎల్ వర్గం , ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం, చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫొటో, ఇంటి పరిస్థితిపై లోపల, బయట ఫొటోలు, అలాగే కొత్తగా నిర్మించటలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్‌లో అప్లోడ్ చేసే విధంగా సంసిద్ధం చేస్తున్నారు. దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్‌స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలిస్తారు. . పంచాయతీ కార్యదర్శి, వార్డ్ అధికారులు లేనిచోట టీఎ లేదా ఇతర నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించనున్నారు.

నల్గొండ జిల్లాలో మొత్తం 4,31,831

నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల ,60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 7,1626, మొత్తం 4,31,831 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు, 182 వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రెటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు.ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని పేర్కొన్నారు..

సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,09,068

ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకోసం , సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2,50,684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58,378 జిల్లాలో మొత్తం 3,09,068 లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు.

భువనగిరి జిల్లాలో లక్షా 62 వేల దరఖాస్తులు

భువనగిరి యాదాద్రి జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఆరు మున్సిపాలిటీలలో, 17 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్ష 62,000 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారు.

రేషన్ కార్డు ఉన్నచోటనే ఇల్లు

గ్రామీణ ప్రాంతాల వారు బతుకుదెరువు కోసం పట్టణాలకు వెళ్లి అక్కడ జీవనం కొనసాగిస్తున్నారు. పదేండ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించలేదు. గతంలో తీసుకున్న రేషన్ కార్డులు ఉన్న లబ్దిదారులకే రేషన్ కార్డు ఉన్న ప్రాంతంలోనే ఇంటి స్థలం ఉంటే వాటి వివరాలు ఈ యాప్‌లో నమోదు చేసే విధంగా రూపొందించినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

నియోజకవర్గానికి 3000. ఇందిరమ్మ ఇండ్లు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, భువనగిరి యాదాద్రిలో రెండు నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవర్గానికి 3 వేల ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్టు ఇటీవల మంత్రులు ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 9లక్షలా 2 వేలా, 899 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు.



పెండింగ్ ప్రాజెక్టులను ... త్వరితగతిన పూర్తి చేయాలి

- నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికోసం పోరాటాలు ఉధృతం చేస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేయాలని ,డిండి ఎత్తిపోతల ఎస్ఎల్బీసి త్వరగా పూర్తిచేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడం లేదన్నారు. దోపిడీకి గురయ్యేవాడు ఉన్నంతకాలం పాలకులు పేదవాడిని దోచుకుంటూనే ఉంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తోందన్నారు. మాటలు కోటలు దాటుతున్నా ఆచరణ గడప దాటడం లేదన్నారు. ఈ బడ్జెట్ సమావేశంలో నల్గొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేసేందుకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటే సంవత్సరం పాలన సాధించిన విజయాలని సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావిజయోత్సవ సభలో మంత్రులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యల పైన పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో వరుసగా విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ అవుతుంటే కంటితుడుపు చర్యలాగ కిందిస్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నారు తప్ప టెండర్లు వేసే నాణ్యతలేని సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరపున పోరాటాలకు సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి మార్పు కావాలే అని చెప్పిన మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో హామీలు అమలు చేయకుంటే పెద్ద ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సాగు, తాగునీరు ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. ఆశావర్కర్లు తమ హక్కుల కోసం హైదరాబాదులో ఆందోళన చేస్తే పోలీసులు ఇష్టం సారంగా వ్యవహరించి మహిళలన్నీ చూడకుండా బూతులు మాట్లాడుతూ కేసులు బనాయించారన్నారు. వెంటనే వారిపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ, కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ పత్రికల్లో కనిపిస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై ఏ ఒక్క రాజకీయ పార్టీ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. పేదల పక్షాన ,కార్మికుల పక్షాన, రైతుల పక్షాన నికరంగా నిజాయితీగా పోరాడే పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. భవిష్యత్తులో పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రజలందరినీ చైతన్యపరిచే బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున ,పాలడుగు ప్రభావతి ,కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా నాగార్జునసాగర్ శంకుస్థాపన దినోత్సవం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాయి వేసి 69 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం 70వ శంకుస్థాపన దినోత్సవాన్ని సాగర్ డ్యాం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన స్థంభం వద్ద పువ్వులతో అలంకరించి అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం సాగర్ డ్యాం నిర్మాణ సమయంలో చీఫ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తించిన మీర్ జాఫర్ అలీ విగ్రహానికి, సాగర్ డ్యామ్ నిర్మాణంలో తమ త్యాగాలతో అమరులైన కార్మికులకు కార్మికుల స్తూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంకుస్థాపన స్తంభం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సాగర్ డ్యాం ఎస్ఈ శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ అధికారులలో ఒకరినైనందుకు తనకెంతో సంతోషంగా ఉందని ,ఇంత గొప్ప ప్రాజెక్టుని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాగర్ డ్యామ్ ఈఈ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈ సీజన్లో సాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండడం చాలా సంతోషకర విషయమన్నారు. ఈసారి మొత్తం ఆరుసార్లు సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువనకు 940 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం ఇంజనీర్లు, సిబ్బంది సహకారంతోనే సాగర్ డ్యాం పర్యవేక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ లు నరసింహమూర్తి, కృష్ణయ్య ,సత్యనారాయణ, ఎస్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ రఘుబాబు , ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో అపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ పథకం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్



ఆపదలో అపన్నహస్తం సీఎంఆర్ఎఫ్ పథకం అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం ఎ ట్ట ణ ం ల ో ని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కట్టంగూరు మండలానికి చెందిన 84 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.26 లక్షల 26 వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏడాది కాలంలో 4 కోట్లా 13లక్షలా 13వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను, 4కోట్లా 25 లక్షల విలువ గల ఎల్ వోసీ లను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3500ల ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, తాను, అధికారులు స్వయంగా వచ్చి లబ్ధిదారుల ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎంఇఓ బాలు నాయక్ కోరారు.మంగళవారం స్థానిక సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన కమిటీ నియమకం చేయాలని వాటిని పాఠశాలలో ప్రదర్శన చేయాలని, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సివిల్ లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అపార్ ఐడి క్రియేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, కరుణాకర్ రెడ్డి ,మంగళ, ధర్మానాయక్ శ్రీనివాసరావు, గణేష్, శిరీష, గోపి తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కల్పించడమే కాదు..రక్షణ కల్పించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్రభుత్వం మానవ హక్కుల తో పాటు మహిళలకు ప్రత్యేకమైన హక్కులను కల్పిస్తున్నారు కానీ వాటికి రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయని, హక్కులు హరించబడితే సమాజం ప్రమాదంలో పడుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్లగొండ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో



మానవహారాన్ని నిర్వహించి హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల పై నిరంతరం చర్చలు జరుపుతూ మానవ జీవన వికాసానికి కావలసిన అనేక నూతన హక్కులను అందిస్తుంది. కానీ రోజురోజుకు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం నిరంతరం హక్కులను హరించి వేస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పాలకులు పుంకాను పుంకాలుగా ప్రసంగాలు ఇస్తారు కానీ తమ దేశంలో మహిళాపై జరుగుతున్న ఆకృత్యాలపై గాని,దళితులపై జరుగుతున్న దాడుల పై గాని ఏనాడు స్పందించరన్నారు. ఉత్తర భారత దేశంలో మహిళలపై లైంగికదాడులు తీవ్రమయ్యాయని వీటిపైన మోడీ ప్రభుత్వం ఏనాడు నోరు మెదపలేదని విమర్శించారు. భారత రాజ్యాంగం హక్కుల విషయంలో ఎలాంటి కుల,మత లింగ వివక్ష పాటించరాదని చెబుతున్నా మహిళలు హక్కులను పొందే విషయంలో తీవ్రమైన వివక్షకు గురవుతున్నారన్నారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు నేరస్తులకు రక్షణ కల్పిస్తూ మహిళల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాదా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి కారంపూడి ధనలక్ష్మి చెనబోయిన నాగమణి పాదురు గోవర్ధన మేకల వరుణ, ఎండీ సుల్తానా ,జిల్లా కమిటీ సభ్యులు కానుకుంట్ల ఉమారాని, కౌసల్య శశికళ, జంజిరాల ఉమా ,రామలింగమ్మ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ముత్యాలు మృతి బాధాకరం

- ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు అకాల మృతి బాధాకరమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ముత్యాలు రోడ్డు ప్రమాదానికి గురై నల్గొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున ముత్యాలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ మంగళవారం ముత్యాలు నివాసంలో పార్థివదేహానికి పూలమాలు వేసి కాంగ్రెస్ కండువా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి సర్పంచిగా ఐదు సంవత్సరాలుగా ప్రజలకు అనేక సేవలందించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ పెద్ద శెట్టి సుధాకర్, కైసర్ ఖాన్, లాలు నాయక్, గంధం సురేష్, మంగ్య నాయక్, వసుకుల బక్కలయ్య, కోట్ల జగదీష్, నీలం శ్రీనివాస్ యాదవ్, పందుల వెంకటయ్య ఉన్నారు.

నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరు



క్లాక్‌టవర్



మిర్యాలగూడ



చిట్యాల

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -క్లాక్‌టవర్

నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. ఆశా వర్కర్స్ గత పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని చేయాలని శాంతియుతంగా చలో హైదరాబాద్ కు వెళుతున్న ఆశా వర్కర్స్ ను, సీఐటీయూ నాయకులను జిల్లావ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అనేకమార్లు వినతి పత్రాల రూపంలో ప్రభుత్వానికి విన్నవించినా చలనం లేని పరిస్థితుల్లోనే కార్మికులు చలో హైదరాబాద్ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. ఎన్ని ఇబ్బందుల గురిజేసిన వేలాదిగా చలో హైదరాబాద్ కు తరలివచ్చి ప్రభుత్వానికి తమ ఆగ్రహాన్ని నిరసనను తెలిపిన ఆశాలందరికీ జేజేలు తెలిపారు. ఈ సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించాల్సిన ప్రజా పాలన అందిస్తామని చెప్పుకుని ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే నిర్బంధాల ద్వారా పోరాటాలను ఆపాలని చూస్తే ఉద్యమాలు మరింత లేస్తాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య తోపాటు 40 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారు.

మిర్యాలగూడ : సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్కు వెళ్తున్న ఆశా వర్కర్లను మిర్యాలగూడలో ముందస్తు అరెస్టు చేశారు. ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన ఆశ వర్కర్లకు మెయిన్ కార్యదర్శి బి.ఎం నాయుడు ఆధ్వర్యంలో టిఫిన్ వాటర్ బాటిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరి, గోపిక , రజిత , సరిత , గీతాలక్ష్మి , నిర్మల , నాగలక్ష్మి , స్రవంతి, మంగతాయి , రాజేశ్వరి , స్వర్ణ, రామశేషు, కళ, రమాదేవి, సరస్వతి తదితరులు ఉన్నారు.

మునుగోడు: ఆశావర్కర్ల రాష్ట్ర కమిటీ మంగళవారం




మునుగోడు

అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు . ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా అధికారం రాగానే18 వేలు ఇస్తామని ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

చిట్యాల :ఆశా వర్కర్ల ను ఇండ్ల వద్ద నుండి అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం అరెస్టు చేయబడి పోలీసు స్టేషన్ లో ఉన్న ఆశా వర్కర్ల ను కలిసి,ఆయన సంఘీభావం తెలిపారు.పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు చికిలమెట్ల అశోక్ పాల్గొని ఆశా వర్కర్ల కు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జయమ్మ,సైదమ్మ, పుష్పలత, అండాలు, శోభ,పద్మ,లత, అలివేలు,నీరజ,జయ, లక్ష్మి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: చలో హైదరాబాద్ ఆశా వర్కర్ల కార్యక్రమానికి వెళుతున్న సీఐటీయూ నాయకులను, ఆశావర్కర్లని అరెస్టు చేయడం అక్రమమని, తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ



ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేకుండా చేస్తూ ఇచ్చిన హామీలను అడగటానికి వెళ్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పల్లేటి కౌసల్య ఉన్నారు.

నకిరేకల్ :ఆశా వర్కర్లపై దాడి హేయమైన చర్య అని బీఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, ఆశాల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఆశా వర్కర్ల వేతనాలు రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ పట్టణంలో బిఆర్ టీ యూ ఆశాల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి. పద్మ ఎస్ కె .సుల్తానా, చౌగోని ఇందిర, ఏశ బోయిన హైమావతి, జిల్లా ఇందిర, బండారు జ్యోతి, కొండ పద్మ, సత్యవతి, విజయలక్ష్మి సుజాత పాల్గొన్నారు.

'తెలంగాణ తల్లి రూపం మార్చడం సరికాదు'



నవతెలంగాణ-తుంగతుర్తి

నాలుగు కోట్ల మంది ఉద్యమాల వెల్లులో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేయడం హేయమైనచర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహాల రూపాలు మార్చడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాములు,యాకూబ్ మండల నాయకులు గుడిపాటి వీరయ్య, వెంకన్న, సోమేష్, పరమేష్,, లింగయ్య పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి నూతన అంబులెన్స్



నవతెలంగాణ-చివ్వెంల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన నూతన 108 అంబులెన్సు వాహనాన్ని మంగళవారం మండల వైద్యాధికారి భవాని ప్రారంభించారు. ఇప్పటినుంచి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అత్యవసర సమయంలో 108 అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని భవాని వెల్లడించారు. సేవల నిమిత్తం గతంలో పక్క మండలాలైన మోతె, సూర్యాపేట నుంచి అంబులెన్సు వచ్చేవి. నూతన అంబులెన్సు మంజూరు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 108 సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాం సాగర్ కాల్వకు నీటిని విడుదల చేయాలి



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల

శ్రీరామ్ సాగర్ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేసి మునగాల, నడిగూడెం, మోతె మండలాల చివరి భూముల వరకు నీరందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం అమరవీరుల స్మారక భవనంలో నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే యాసంగి సీజన్ అదును దాటి పోతుందని తెలిపారు. కాల్వకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి విడుదల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సూచించారు. సాగర్ ఎడమ కాల్వపై వున్న లిఫ్టుల నిర్వాహణ బాధ్యత ప్రభు త్వానిదే అన్నారు. స్వామినాథన్ కమిషన్‌ను అమలు చేసి వ్యవ సాయాన్ని పండుగలా చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మాటలు నీటి మూటలు అయ్యా యని విమర్శించారు. రైతాంగం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని ఆరోపించారు. ఏ రకం ధాన్యం పండించాలనేది రైతుల నిర్ణయానికే వదిలి పెట్టాలని సూచించారు. సన్న, దొడ్డు రకాలకు కూడా ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూ ర స్వరాజ్యం,విజయలక్ష్మి, షేక్ సై దా,మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, ఉపేందర్, జ్యోతి, వెంకట కోటమ్మ, నాగయ్య మల్లారెడ్డి, సైదులు, పిచ్చయ్య, నరసయ్య, కృష్ణారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.



ఉత్తమ కార్యదర్శిగా అవినాష్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం నుండి దివ్యాంగుల విభాగంలో 100 రోజులు పని కల్పించి నందుకు ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా, ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ప్రశంసా పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా అవార్డు మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా సహోద్యోగులు పలువురు నాయకులు గ్రామస్తులు కార్యదర్శి అవినాష్ ను అభినందించారు.

సీపీఐ జిల్లా కార్యదర్శికి మాతృవియోగం



● నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మాతృమూర్తి పిచ్చమ్మ(80) మృతిచెందడం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాతృమూర్తి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు నివాళులు అర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. బేతవోలు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి అండదండలుగా ఉంటూ కొడుకులను ముందుకు పంపించి పార్టీ పురోగ అభివృద్ధికి తోడ్పడిందన్నారు. అటువంటి వ్యక్తి చనిపోవడం కార్యకర్తలకు పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహారావు, నారసాని వెంకటేశ్వర్లు, పిల్లి వీరమల్లు, ఎగ్గడి లింగయ్య, దొడ్డ వెంకటయ్య, రెమిడియాలా రాజు, పోరాల్ల మట్టయ్య, తాళ్లూరి రామారావు, తాళ్లూరి పెద్ద మల్లయ్య, పోరల ఉపేందర్, ఉభయ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన



నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్లకు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సునీతలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన జీఓ 7 ప్రకారం ఇందిరమ్మ ఇండ్లపై సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావు లేకుండా ధాన్యం కొనుగోళ్లు



తహశీల్దార్ అమీన్ సింగ్

నవతెలంగాణ-మద్దిరాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని తహశీల్దార్ అమీన్ సింగ్ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని ముకుందాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లడుతూ రైతుల ధాన్యాన్ని సీరియల్ ప్రకారం తూకాల నిర్వహించాలని,ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధాన్యం తూకం వేయాలని తూకాలలో తేడా వస్తే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట ఆర్ ఐ వహీద్ తదితరులు ఉన్నారు.

గ్రామీణ స్థితిగతులపై విద్యార్థుల అధ్యయనం

కెవికె గడ్డిపల్లి ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఆకుల నరేష్



నవ తెలంగాణ-సూర్యాపేట

సికింద్రాబాద్‌కి చెందిన బీఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ(పిఆర్ఎ) ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గడ్డిపల్లి ప్రోగ్రామ్ అసిస్టెంట్,రావే ఇన్చార్జి ఆకుల నరేష్ తెలిపారు. మంగళవారం స్థానిక 8వ వార్డు కుసుమవారి గూడెంలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటం ద్వారా గ్రామంలోని మౌలిక సదుపాయాలు,సాగు భూమి విస్తీర్ణం,నీటి పారుదల,నేల రకాలు,వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఈ సదస్సులో వివరించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్నటువంటి కార్యక్రమాల గురించి నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త గంగా లింగారెడ్డి, రైతులు జిన్న చంద్రారెడ్డి, ఇరగదిండ్ల సైదులు, వెన్న మధుసూదన్ రెడ్డి, జూలకంటి నాగేందర్ రెడ్డి, కుర్రి నాగయ్య, కుర్రి శేఖర్,పోతురాజు సాగర్ ,జిన్న ప్రభాకర్ రెడ్డి,వల్లపట్ల నాగయ్య, వల్లపట్ల ఉపేందర్, ఇరగదిండ్ల యాదగిరి పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు: ఏఓ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



వరి కొయ్యలను కాల్చడం వలన కాలుష్యం పెరగడమే కాకుండా భూసారం దెబ్బతింటుందని మండల వ్యవసాయ అధికారి దంతాల దివ్య అన్నారు. మంగళవారం మిడతనపల్లి గ్రామంలో వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే దుష్పరిణామాలను ఆమె రైతులకు వివరించారు. అలాగే వరి కొయ్యలను నేలలో కలియదున్నడం వలన కలిగే లాభాల గురించి రైతులకు తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల భూ సాంద్రత దెబ్బతింటుందని, సారవంతమైన భూమి కూడా సవుడు భూమిగా మారే అవకాశం ఉందని రైతులని హెచ్చరించారు.అదేవిధంగా వరి కొయ్యలను కాల్చకుండా నేలలో కలియ దున్నడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు.



ఆశా వర్కర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

ఆశావర్కర్లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నాచేసిన అనంతరం డాక్టర్ సుధాకర్ నాయక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు మాట్లాడుతూ గతంలో చేసిన సర్వేలకు డబ్బులు ఇవ్వలేదని ఆవేదనవ్యక్తం చేశారు. తమకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సయ్యద్ రన్మియా, కుర్రి వినోద,ఝాన్సీ,భవాని,ఫాతిమా స్వరాజ్యలక్ష్మి,నాగమణి,ఉమా, సునీత, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్‌దే

● శాసనసభ సభ్యులు మందుల సామెల్



నవతెలంగాణ-నూతనకల్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మలిదశ ఉద్యమ నాయకులతోపాటు నాటి నైజం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల కుటుంబాలని ఆదుకున్న ఘనత కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిదే అని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంకేపెల్లిలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మలిదశ తొలిదశ ఉద్యమ నాయకులను పోరాటాలను విస్మరించి కుటుంబ పాలనే ధ్యేయంగా 10 సంవత్సరాలు పాలించి దోచుకుందని ఆరోపించారు. నాటి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా స్వయంగా పాటలు రచించి పాడిన బండి యాదగిరి (నాగలి యాదగిరి) "బండెనక బండి గట్టి 16 బండ్ల గట్టి ఏ బండ్ల పోతావ్ కొడుకో" అనే పాట సాయుధ పోరాటానికి స్ఫూర్తినిస్తూ ఉద్యమాన్ని ఉవ్వెత్తిగా లేపిందని వారన్నారు. తాను రాష్ట్రం ఏర్పడిన వెంటనే యాదగిరి విగ్రహాన్ని సొంత ఖర్చులతో తయారు చేయించానని నాటి బీఆర్ఎస్ పార్టీ తమకు అనుకూలంగా లేక మాజీ శాసనసభ సభ్యులు ఒంటెద్దు పోకటతో తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతోనే ఆ విగ్రహాన్ని ఇప్పటివరకు ప్రతిష్టాపించలేదని వారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ఈ అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని వారన్నారు. ఈ గ్రామంలో విగ్రహాన్ని శంకుస్థాపన కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సంగెం నుండి నూతనకల్ మండల కేంద్రానికి వరకు నూతనంగా పునర్నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల ఉపాధ్యక్షుడు తణుకునూరు సైదులు గౌడ్ జిల్లా సీనియర్, కట్ట మల్లారెడ్డి కొంపెల్లి మల్లారెడ్డి మండల నాయకులు సై రెడ్డి సుధీర్ రెడ్డి కుంట చంద్రారెడ్డి చరకంటి చంద్రారెడ్డి, వెలిమినేటి కృష్ణ ప్రశాంత్, పన్నాల మల్లారెడ్డి భూరెడ్డి సంజీవరెడ్డి, సాదు రామకృష్ణారెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం



నవతెలంగాణ-హుజూర్ నగర్

హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమ గాని నరేందర్ గౌడ్ మరియు హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ అన్నారు డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్‌లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. మనిషి మనిషిగా జీవించటానికి హక్కులు అత్యవసరం కానీ అవి అనేక సందర్భాలలో మనదేశంలో ఉల్లంఘనకు గురవుతున్నాయని కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపటం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగుతుందన్నారు. కాలం చెల్లిన చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి ఎల్లారెడ్డి సామాజిక కార్యకర్త లింగం కృష్ణ పాల్గొన్నారు

ప్రియదర్శనిలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ పస్యా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1948లో డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం న్యాయం అందించాలనే ఉద్దేశంతో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రకటించటం జరిగిందన్నారు. మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ బాల సైదులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జక్కుల రమేష్ పోత ప్రగడ శిరీష కోలాహలం లక్ష్మణ్ రాజు అధ్యాపకులు బి కనకాంబర కుమార్ డి రేణుక ఆర్ అమూల్య ఆస్మా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తల అరెస్టులు సమంజసం కాదు

● జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులు సమంజసం కాదు అని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్, ఐఎన్టియుసి అనుబంధ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు అన్నారు. మంగళవారం టౌన్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఆశ కార్యకర్తలకు ధైర్యం చెబుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుబాబు మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తుందని చెబుతూ, సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని ఆశ కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా సోమవారం తలపెట్టిన బిఆర్టియు ఆధ్వర్యంలో జరిగిన ఆశ కార్యకర్తల సమావేశానికి తమ యూనియన్‌కి ఎటువంటి సంబంధం లేదని, కోదాడలో ఉన్నటువంటి 'ఆశా' కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రమణమ్మ, ఆశా వరమ్మ, రమణమ్మ అరుణ, సుజాత, కవిత ,రూప ,నాగేంద్ర, రాజ్యం పాల్గొన్నారు.

మునగాల: తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ దర్నా కార్యక్రమానికి తరలివెళ్ళుతున్న ఆశావర్కర్లను మంగవారం మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.26 వేలు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయటం దుర్మార్గమన్నారు. ఈ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా నాయ కులు ఎస్ వాణి, కె.అనిత, లక్ష్మి, రమణ,లక్ష్మి,సైదమ్మ,నాగలక్ష్మి, పాల్గొన్నారు.

మద్దిరాల: ప్రభుత్వం జీతాలు పెంచాలని హైదారాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆశా కార్యకర్తలు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళుతున్న మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.వారిని స్థానిక పోలీస్ స్టేషన్ లో వుంచారు. అరెస్టు అయిన వారిలో పంజాల రజిత, హసానబాధ పద్మ, చామకూరి రేణుక, స్వరూప, యాకమ్మ నెల్లుట్ల లింగమ్మ, ఊబ్బని స్వప్న ఉన్నారు.

'మాది తెలంగాణ తల్లి.. మీది కాంగ్రెస్ తల్లి'

● మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

తమ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది కాంగ్రెస్ తల్లి విగ్రహమని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని 14ఏళ్ల ఉద్యమం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించిండని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ఎంతోమంది కవులు కళాకారుల చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం రూపుదిద్దుకుందని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్పు చేసిన దుశ్చర్య దురదృష్టకరం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీభవన్‌కు గౌరవంగా పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పిటిసి జిడి బిక్షం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● ఎస్సై క్రాంతి కుమార్



నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు కడపర్తి శ్రీనివాస్ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల మెటీరియల్ అందిస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో కష్టాలను భరించి,మనలను చదివించిన,మన తల్లిదండ్రులకు మనం ఇచ్చే గొప్ప కానుక మన విజయమని వారు అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏరంగంలో అయినా పేరు ప్రతిష్టలు సాధించడానికి చదివే ప్రాధాన్యతమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని మంచి మార్కులు సాధించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, కోటయ్య, గీత, సుజాత, హకీమ్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి రూపం మార్చడం అవివేకం

● బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పదేళ్ల పాటు ప్రజలచే తల్లిగా పూజలు అందుకున్న తెలంగాణ తల్లి రూపం మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం స్థానిక ఎంజి రోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన విగ్రహానికి పాకాభిషేకం చేసి మాట్లాడారు. ఎక్కడైనా తల్లి రూపం మారుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను లేకుండా నూతన విగ్రహం రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భిక్షం, శోభ, శారద, నాగమ్మ స్వాతి, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, గోపగాని పాపయ్య, తండు కృష్ణ, పోతు సాగర్, లతీఫ్, పొన్నాల ముత్తా రెడ్డి, కుక్కడపు రాములు, అనిల్, జ్యోతుల రూపేష్, మేకలప్రశాంత్, ఉల్లి రామాచారి, సిద్దిరాల భూపతి కుమార్, సందీప్, కోసల శ్రీనివాస్, పెప్సి శివన్న, కళ్యాణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-మునగాల

టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండలంలోని రెవెన్యూ ఉద్యోగులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోని మొత్తం సిబ్బంది సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం ఈ సభ్యత్వ నమోదు పత్రాలను రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులుకు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు నారపరాజు రామారావు, స్వప్న, సునీల్ గవాస్కర్ అశోక్, ప్రశాంత్, శీను, శ్రీనివాస్ స్వప్నరాగా, వెంకటమ్మ పాల్గొన్నారు.

హాస్టల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి




నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటచలంకు పీడీఎస్‌యూ పివైఎల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో గురుకులాలలో గత కొన్ని రోజులుగా భోజనంలో నాణ్యత లోపం వలన రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మూలంగా అనేక మంది విద్యార్థులు అనారోగ్య బారిన పడి హాస్పిటల్ పాలవుతున్నారని, కొంతమంది విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు. జిల్లా వైద్య అధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులలో, సంక్షేమ హాస్టల్లో, ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలు అందించాలని కోరారు. వారానికి ఒక్కసారైనా డాక్టర్లు ప్రభుత్వ పాఠశాలను, గురుకులాలను మరియు సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పివైఎల్ డివిజన్ నాయకులు వీరబోయిన లింగయ్య, దూదిపాల ప్రవీణ్, మహేష్, వినయ్, నవీన్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వీబీకే రాజేశ్వరిని తొలగించాలి

● సీపీఐ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య



నవతెలంగాణ-మద్దిరాల

సమబావన సంఘం సభ్యులను, రైతులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ముకుందా పురం గ్రామ ఒకటవ సంఘా బంధం వి బి కే ముదురుకోళ్ళ రాజేశ్వరి నీ వెంటనే విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు మురగుండ్ల లక్ష్మయ్య అధికారులను కోరారు. మంగళవారం మండలంలోని ముకుందాపురంలో సమభావన సంఘం సభ్యులు, గ్రామ రైతులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఒకటవ సమబావన సంఘం బుక్ కీపర్‌గా పని చేస్తున్న రాజేశ్వరి అమాయక సమభావాన సంఘం సభ్యులను మభ్యపెట్టి లోన్లు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు వసూలు చేస్తుందని, గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన తూకం కంటే ఒక కేజి అదనంగా పెడుతూ మిల్లులలో తూకం తక్కువ వచ్చిందని అదనంగా రైతుల తూకం బస్తాలలో రెండు మూడు బస్తాల తక్కువ చేస్తూ దోపిడీకి పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. రైతుల ధాన్యం తూకాలు వరస క్రమంలో పెట్టకుండా తనకు నచ్చిన వారి ధాన్యాన్ని వెంటనే తూకాలాలు వేసి పంపిస్తున్న విబికే ముదురుకోళ్ల రాజేశ్వరిని పదవి నుండి వెంటనే తొలగించి ఆమెపై విచారణ చేపట్టాలని, కొత్త వ్యక్తిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూరగుండ్ల సోమయ్య, మద్దెల కోటయ్య, షేక్ హుస్సేన్, మీసాల సోమయ్య, నర్సింగ్ కొమురయ్య, అరవేష్, వెంకటయ్య, జగదీష్ శ్రీనివాస్ నాగమ్మ విజయలక్ష్మి రమణ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | డిసెంబర్ 11, 2024 | www.navatelangana.com

కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని కాచారం కైలాసపురం కన్యకాపరమేశ్వరి ఆలయం మంగళవారం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు చైర్మెన్‌ను సన్మానించారు. అనంతరం అభిషేకం కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.తాజా మాజీ ఉపసర్పంచ్ భవాని వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎంసీ అధ్యక్షులు ఉప్పల రాజ్యలక్ష్మి, జనరల్ సెక్రెటరీ భూమాకల్పన, సత్యనారాయణ, ఐవీఎంసీ హైదరా బాద్ అధ్యక్షులు సునందరాణి వెంకటేష్‌గుప్తా, కుకుటపు ఝాన్సీ నాగేందర్, కోడిత్యాల పద్మ సంతోష్, బుస శ్రీనివాస్, కృష్ణవేణి, ప్రముఖ వ్యాపారవేత్త చకిలం శ్రీవాణి రమేష్, గుడిపాటి సంతోష్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



గుట్టలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు మంగళ వారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తలరాతలు మారుస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, గడ్డం చంద్రగౌడ్, దైవపూజ అశోక్, పేరబోయిన సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాబా, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేశం, యాకూబ్, ఎస్.కె దావూద్, కన్నెరాజు, కాటేపల్లి ముత్యం, ఆకులరాజేష్, పయ్యావుల శ్రీనివాస్, ముక్కెర్ల శ్రీశైలం, బొమ్మబోయిన రాజు, చిట్యాల చిరంజీవి, చాపల నరసింహ, జయగోపాల్, సాయిల్గొన్నారు.

పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం

● బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్‌తో . తన భర్త ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారని ,ప్రస్తుతం తాను బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా పేద ప్రజలకు సేవ చేస్తున్నానని బీర్ల అనిత తెలిపారు .మంగళవారం గుట్టలో అవసరం ఉన్న నిరుపేదలకు ఆమె ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆర్థికసహాయం అంది స్తూ, ఉచిత అంబులెన్స్‌తో ఎంతో మంది ప్రాణాలకు ఊపిరి పోశామన్నారు. అడబిడ్డ పెండ్లి ండ్లకు ఆర్థికసాయాలు, కానుకలు అందజేస్తూ ఆసరాగా ఉంటున్నా మన్నారు.మోటకొండూరు మం డల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతరు వివాహానికి,రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి,యాదగిరిగుట్ట న్యూగుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి,దీపక్‌కుమార్ కూతరు వివాహానికి,యాదగిరిపల్లికి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు బీర్ల అనిత ఆర్థికసాయం అందజేశారు.



కనీస వేతనచట్టం అమలు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

అసంఘటితరంగ కార్మికులసంక్షేమం కోసం ప్రభుత్వం కనీస వేతన చట్టం చట్టం అమలు చేయాలని మోటకొండూరు మండల కన్వీనర్ వడ్డేబోయిన మహేందర్ డిమాండ్ చేశారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కనీసవేతన చట్టం చేయాలని మంగళవారం మోటకొండూరు మండలకేంద్రంలో సీఐటీయూ అనుబంధం హమాలీ సంఘం ముఖ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు శ్రమను నమ్ముకుని శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు.ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయ లేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప హమాలీ కార్మికుల బతుకులు మారడం లేదన్నారు.50 ఏండ్లు నిండిన వారికి రూ.10వేల పెన్షన్ అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం నుండి వ్యవసాయ మార్కెట్ హమాలీ గుర్తింపుకార్డులు అందించాలని కోరారు.ఈ సమావేశంలో హమాలీ సంఘం జిల్లా నాయకులు బందెల పోచయ్య, మొగిలిపాక నర్సింహ,చెరుకు అనిల్, కొల్లూరి లక్ష్మయ్య, బందెల భాస్కర్,మామిడాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోటకొండూరు

టీపీఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ కాశపాక మహేశ్ డిమాండ్ చేశారు. మోటకొండూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ కావలి యాదయ్య, వంగపల్లి మొగులయ్య, భిక్షపతి, సీహెచ్.బాలస్వామి, బి.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రానికి చెందిన ఎన్ఎస్‌యూఐ నాయకులు చేపూరి సోమేశ్వర్ సాయి తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు.అతని కుటుంబానికి మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ మండల అధ్యక్షులు యాస సుభాష్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు లోడిమహేష్, నాయకులు గడ్డం హరీష్,కోరే హరీష్, దిగోజుభరత్, సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి,ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో లాండ్రీ షాప్ దగ్ధం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న కాంప్లెక్స్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన భిక్షపతి ల్యాండ్రీ దుకాణం దగ్ధమైంది.అందులో ఉన్న బట్టలు పూర్తిగా కాలిపోయాయి .సంఘటనా స్థలాన్ని బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ఆరే శ్రీధర్ సందర్శించి బాధితున్ని ఓదార్చారు.

బాలికల గురుకుల పాఠశాలలో వైద్యపరీక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల గురుకుల విద్యార్థిని విద్యార్థులకు దివిస్ సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో హెల్త్‌చెకప్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.కవిత అన్నారు.మంగళవారం తూప్రాన్ పేట బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా హెల్త్‌క్యాంప్ నిర్వమించారు. 687 మంది బాలబాలికలకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కే.లక్ష్మి,దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

నవతెలంగాణ-రాజపేట

ప్రజలంతా ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఉండాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆకాంక్షించారు.మంగళవారం రాజపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్, పాల సొసైటీ చైర్మెన్ సందిల భాస్కర్‌గౌడ్ చేపట్టిన వారాహియజ్ఞం పూజల్లో ఆమె పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు మహేందర్‌గౌడ్ వారాహి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలమణియాదగిరిగౌడ్, నాయకులు వీరేశం, ఠాకూర్ ధర్మేందర్‌సింగ్, చెరుకుకనకయ్య, డొంకెన మహేందర్‌గౌడ్, రెడ్డబోయిన రాజు, ఎర్రగోకుల జస్వంత్ పాల్గొన్నారు.

అరుణోదయ 50 వసంతాల మహాసభల కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో అరుణోదయ 50 వసంతాల మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిర్భవించి తమ కళలు,గళాలతో ప్రజలను చైతన్య వంతులను చేసి అనేక ఉద్యమాలను విజయవంతం చేసిన చరిత్ర అరుణోదయ సంస్కృతిక సమాఖ్యకు ఉందన్నారు. ఈనెల 14 15వ తేదీల్లో హైదరాబాదులో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జాంగిర్, బంజారాహిల్స్ కౌన్సిలర్ వెంకట నర్సింగ్‌నాయక్, పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ స్వరూపంగా శివలింగం, ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌నాయక్, జిల్లా అధ్యక్షులు రాజునాయక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు శివ, తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ కార్యదర్శి హరికృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కంతి భాస్కర్, కళాకారులు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు నాగారం శంకర్,వెంకటేష్‌నాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) బహిరంగసభను జయప్రదం చేయండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 15న చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా మూడో మహాసభలు మున్సిపాలిటీలో ఈ నెల 15,16,17వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణకేంద్రంలోని పార్టీ పట్టణ కార్యాలయం నుండి బైక్‌ర్యాలీ ప్రారంభమై పట్టణకేంద్రంలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు.అనంతరం స్థానిక కందాలరంగారెడ్డి స్మారక భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గుకృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపల్, మండల కమిటీల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యమాల పురిటిగడ్డ చౌటుప్పల్‌లో జిల్లా మూడో మహాసభలు జరుపుతున్నామని చెప్పారు. మహాసభల్లో జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహ, గంగదేవి సైదులు, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య దండ అరుణ్‌కుమార్, రాగీరు కృష్ణయ్య, ఉష్కాగుల రమేశ్, శ్రీను, పల్లె మధుకృష్ణ, బత్తుల దాసు, కొండె శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, పల్లె శివ, ఎమ్‌డి.రేష్మ, తొర్పునూరి మల్లేష్, బొడ్డు రాజు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..



చౌటుప్పల్‌లో...



భువనగిరిలో...

భువనగిరి: సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఈనెల 15న చౌటుప్పల్ పట్టణంలో జన జాతర గొప్ప బహిరంగసభ జరుగుతుందని, దీన్ని కార్మికులు,కర్షకులు, పేదలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. 16,17వ తేదీల్లో ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ప్రజలు అనేక చోట్ల స్వచ్ఛందంగా వచ్చి మా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వనం రాజు, వల్దాస్ అంజయ్య, చింతల శివ, బర్ల వెంకటేష్, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: ఈనెల 15న చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే జన జాతర బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు తరలివెళ్లి జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు.మండలంలోని కూరెళ్ళ గ్రామంలో పార్టీ కార్యాల ఆవరణలో పార్టీ మూడవ మహాసభల ప్రచార గోడపత్రికలను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, కన్నబోయిన మల్లేశం, పొన్నం రాజమల్లు, ఉప్పల బిక్షం, మహిళా సంఘం అధ్యక్షురాలు పొన్నం అండాలు,పద్మ,రాంబాబు, కన్నబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఈనెల 15వ తేదీ నుండి 17 తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న సీపీఐఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఐఎం శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ఆధ్వర్యంలో సభ విజయవంతం కోరుతూ మండల ,పట్టణ కమిటీ సభ్యులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలేరు పట్టణంలోని మెయిన్‌రోడ్డు నుండి పోచమ్మ గుడి ,రంగనాయక వీధి, సంతోష్ నగర్, జంగాల బస్తి, మహాలక్ష్మి రైస్ మిల్, కాటమయ్యబస్తీ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోరిగాడి రమేష్, సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు ,నల్ల మాస తులసయ్య ,వడ్డేమాన్ బాలరాజు , కాసుల నరేష్ , భువనగిరి గణేష్, ఘనగాని మల్లేష్,సంగీ రాజు, వడ్డేమాన్ బాలరాజు,మిట్ట శంకరయ్య, పిక్క గణేష్, వడ్డేమాను విప్లవ్,అందె అంజయ్య, గ్యార భాస్కర్, ఎండి మతిన్,ఎండి ఖలీల్,గొడుగుదాసు,నాగరాజు,యాసారపు ప్రసాద్ ,మోరిగాడి అంజయ్య, సంగి నవీన్ ,సాయిని కళ్యాణ్, ఘనగాని రాజు,రాచర్ల సిద్ధులు,దండు నాగరాజు, ఎండి అమీర్, చౌడబోయిన యాదగిరి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : ఈనెల 15 ,16 ,17వ తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భవించి ఎనిమిది సంవత్సరాలు అయినా కానీ ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వ్యవసాయ జీవనాధారమైన చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతాంగం సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఓవల్దాస్ సతీష్, సయ్యద్‌ఉమర్, నాయకులు మంద కిరణ్‌కుమార్, మాదారం శివకుమార్, హరికృష్ణ, శ్రావణ్‌కుమార్, రాజు, పవన్, వెంకటేష్, భగత్, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...

సంస్థాన్‌నారాయణపురం: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల15,16,17వ తేదీలో సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ చౌటుప్పల్ లో సిపిఎం బహిరంగ సభలు విజయవంతం చేయాలన్నారు.ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) ప్రజల సమస్యలపై అనేక పోరాటంలో చేసిందన్నారు.గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పాలకవర్గాలు అనుసరించే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేకిస్తూ కార్యక్రమాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ధోఢ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గుంటోజుశ్రీనివాసచారి,పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చాడ నరసింహ, బొమ్మ గోని శంకరయ్య,ధోఢ సత్తిరెడ్డి, కడ్తాల భిక్షం,సిరి కృష్ణ,దౌల జంగయ్య, బద్దుల వెంకటేశం,పిట్ట రాములు,మర్రి మల్లారెడ్డి,గుండు దశరథ,జెనిగల యాదయ్య,మల్లారెడ్డి,బద్దం జగాల్‌రెడ్డి, బోయిన మల్లేష్,బొడ్డుపల్లి లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

టీఎస్‌యూటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్‌రెడ్డి, జి.నాగమణి , ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య పాల్గొన్నారు.

నూతన జిల్లా కమిటీ 2024-26 ఇదే..

అధ్యక్షులుగా ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా మెతుకు సైదులు, ఉపాధ్యక్షులుగా ఏ.వెంకటాచారి, కె.మమత, కోశాధికారిగా బి.ముత్యాలు, జిల్లా కార్యదర్శులుగా ఎం.దామోదర్, డి.స్వామి, కె.రాజగోపాల్, ఎస్ .సుధర్మారెడ్డి, కె.శ్రీనివాస్, పి.వెంకటిరెడ్డి, కె.రవికుమార్, జీవీ.రమణారావు, కేవీబీ.మేరి, వి.శ్రీదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా జె కరుణాకర్, సభ్యులుగా జి.బాలయ్య, జి.సిద్ధులు, ఎన్.రామకృష్ణారెడ్డి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కె .రవికుమార్, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్‌గా ఎన్.కృష్ణారెడ్డి, అకాడమిక్ కన్వీనర్‌గా పి.గోపాలకృష్ణ, మహిళా కన్వీనర్‌గా టీ.జ్యోతి, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎస్. అనిల్‌కుమార్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా డి.రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా పి.మురళీ, ప్రచురణల కమిటీ కన్వీనర్‌గా జి.వెంకటేశ్, గ్రీవెన్స్ సెల్ కన్వీనర్‌గా పి.సుదర్శన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినట్టుగా సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ రిపోర్ట్ తెప్పించుకొని అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకులు సైదులు, జిల్లా అధ్యక్షులు ముక్కార్ల యాదయ్య పాల్గొన్నారు.





11 నుంచి వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించాలి

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 11వ వ్యవసాయగణనను పకడ్బందీగా నిర్వహి ంచాలని, వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో 1వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణకు హాజరైన వారికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీఏఓ, ఎంఏఓ, ఏఈఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ వ్యవసాయగణన పకడ్బందీగా నిర్వహించి, త్వరగా పూర్తి చేయాలని కోరారు.92 క్లస్టర్ గ్రామాలు ఉన్నాయని, సంబంధిత అధికారుల ందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసు కోవాలన్నారు. గ్రామాలలో రైతువేదికలు నిర్వహించా లన్నారు. వ్యవసాయంలో రైతులకు లాభసాటిగా వుండే పంటల మీద అవగాహన కల్పించాలన్నారు.రైతులతో మంచిగా మాట్లాడుతూ స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. రైతులకు సంబ ంధించిన అన్ని అంశాలను తెలియ పరుస్తూ సమాచారం డేటా ట్యాబ్ ఎంట్రీలో తప్పకుండా పొందు పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ఓ రాజమ్మ,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు,ఎంపీఎస్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో జాబితాపై అభ్యంతరాలు ఉంటే 12 లోపు తెలపాలి: కలెక్టర్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు రాజకీయ పార్టీలకు తెలిపారు. మంగళవారం మినీ మీటింగ్‌హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు జిల్లాలో మొత్తం 426గ్రామ పంచాయతీలు, 3698 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 3698 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు.ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్టయితే ఈ నెల , 12న అన్ని మండలాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు.వచ్చిన అభ్యం తరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.2024 డిసెంబర్ 13వరకు వినతులు, అభ్యంతరాల ప్రక్రియ జరుగుతుందన్నారు. తుది ఓటరుజాబితాను 2024 డిసెంబర్ 17న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు రాజకీయ పార్టీలప్రతి నిధులకు తెలిపారు.ఈ సమావేశంలో స్థానికసంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుద్యోగం, వైద్యం, డ్రగ్స్ సమస్యల పరిష్కారం కోసం 16 న ఛలో అసెంబ్లీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలా మారాయని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ ఆరోపించారు.. మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందన్నారు. ఫలితంగా ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచేప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారన్నారు.సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని లేకుంటే ఈ నెల 16న పీవైఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పగడాల శివ, చిరబోయిన బాలక్రిష్ణ, చకిలం వెంకటేష్, ఆకుల కృష్ణ, మోహన్‌రెడ్డి, నవీన్, కిషోర్, బుచ్చయ్య, బాలనర్సింహ పాల్గొన్నారు.

రేపు గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కేంద్రాలపై అవగాహనా సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులతో తేది 12-12-2024 గురువారం ఉదయం గం.11.30 ని లకు గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంభందించి ముసాయిదా పోలింగ్ కేంద్రాల ప్రకటనపై సమావేశం ఉంటుందని చౌటుప్పల్ ఎంపీడీవో బి.సందీప్‌కుమార్ మంగళవారం తెలిపారు.వివిధ పార్టీల నాయకులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి

● టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం మున్సి పాలిటీ పరిధిలోని లింగోజి గూడెం గ్రామంలో పార్టీ జెండా విష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని ప్రజలు స్వచ్ఛందంగా స్వీకరిస్తున్నారని చెప్పారు.లింగోజిగూడెం గ్రామం కంచుకోటగా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఈ గ్రామంలో గెలుపొందారని గుర్తుచేశారు. మున్సిపల్‌అధ్యక్షులు సుంకరిజంగయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణతేజ, మండల కార్యనిర్వహక కార్యదర్శి తడక కోటేశ్వర్, మున్సిపల్ ఉపాధ్యక్షులు బోసె నర్సింహ, నాయకులు ఎర్రగోనిమల్లేశ్‌యాదవ్,దాచేపల్లి శ్రీమన్నా రాయణ, మందారపు శ్రీనివాస్‌రావు, బోదులగణేశ్, పర్నెశంకర్‌రెడ్డి, గూడూరునర్సిరెడ్డి పాల్గొన్నారు.



బెల్టు షాపులను నియంత్రించాలి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా వెలిసిన బెల్టు దుకాణాలను బంద్ చేయించి, ప్రజాఆరోగ్యానికి కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట కేంద్రంలో అడుగడుగునా బెల్టు షాపులు ఉన్నాయన్నారు.నిరంతరం ఆ బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోందని, పట్టించుకునే వారి లేకపోవడంతో వారిది ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని విమర్శించారు. 24 గంటలు ఆ బెల్టు షాపులో మందు విక్రయిస్తున్నారని, కొన్ని చోట్ల అయితే అక్కడే కూర్చుని తాగుతూ ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. యువత మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.స్థానిక మద్యం దుకాణాలు, బెల్టు దుకాణాదారులు కుమ్మక్కైనా ఎక్సయిజ్ శాఖ వారు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా నడుపుతున్న బెల్టు దుకాణాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీసభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, అప్పం సంతోష్, బావండ్లపల్లి సత్యం, రాసాల రమేష్ పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-అడ్డగూడూరు

: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూర్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్దన్‌రెడ్డి , పట్టణ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, కార్యదర్శి గజ్జెల్లి రవి, బీఆర్ఎస్ యువ నాయకులు గూడెపు పరమేష్ , సింగిల్ విండో డైరెక్టర్ పోగులనర్సిరెడ్డి, పయ్యావుల రమేష్, మర్రి అనిల్, మల్లేష్, పూజారి సైదులు, మందుల కిరణ్, తాళ్లపెల్లి కృష్ణ, బాలెమ్ల అయోధ్య, గూడెపు నరేష్, బాల్యాల మల్లయ్య, బాల్యాల పరుశరాములు పాల్గొన్నారు.

లావణ్యకు సన్మానం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి 17వ బాక్సింగ్ పోటీల్లో మండలంలోని తుంగపాడు ఆదర్శ విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న లొడ్డ లావణ్య ప్రతిభచాటి రజత పతకం సాధించింది. మంగళవారం పతకం సాధించిన లావణ్యను జనమైత్రి ఫౌండేషన్ అధినేత మునీర్ అహ్మద్ షరీఫ్, తాజ్‌బాబా ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఆడపిల్లలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఆడపిల్లలను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి, దేశానికి ఎంతో ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో జరీనా, సోఫియా, లావణ్య గోపి, యాదగిరి, షాహీర్, రామకృష్ణ, నాగయ్య రాఘవ, సీతారాం, అమీర్‌అలీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది పేద విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లపైనే ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందకపోవడం వల్ల చదువులను మధ్యలోనే ఆపేసి కూలీ పనులు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరపు. నరేష్, హరిగౌడ్, బోయిన ఉపేందర్, అజయ్. గంగాధర్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని అవహేళన చేస్తే తీవ్ర పరిణామాలు

- ప్రభుత్వ విప్ ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



తెలంగాణ తల్లిని ఎవరు అవహేళన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరించారు హైదరాబాద్‌లోని సీఎల్పీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.తెలంగాణ తల్లిపై బీఆర్ఎస్ అత్యంత హేయమైన, నీచమైన రాజకీయాలు చేస్తోందన్నారు.తల్లివిగ్రహావిష్కరణ తర్వాత కూడా దీక్షలు, ధర్నాలు చేయడం వారి అహంకారానికి పరాకాష్టన్నారు.పదేండ్లలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఎందుకు అధికారిక గుర్తింపు ఇవ్వలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు. తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారంగా ప్రతిష్ఠించలేదని ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో పెట్టుకున్న విగ్రహాన్నే అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేయడం పరాకాష్టకు ప్రతిరూపం అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహంపై కేసీఆర్ కుట్రలు చేశాడని..తెలంగాణ పితగా తన విగ్రహాన్ని ఏర్పాటు చేయించుకోవాలనే తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించలేదన్నారు.తాను చనిపోయేంత వరకు తెలంగాణలో బీఆర్ఎస్‌నే అధికారంలో ఉంటుందని కేసీఆర్ భావించాడని, అందుకే తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ప్రతిష్ఠించలేదన్నారు.తన మరణం తర్వాత తెలంగాణ పితగా తన విగ్రహాన్ని పెట్టించుకోవాలన్నదే కుట్ర చేశారని ఆరోపించారు.ఉద్యమా సమయంలో మొట్టమొదటగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఇలంతో రుపమ్‌తోనే విగ్రహాన్ని నెలకొల్పారన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందరికీ ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు..ఆ విగ్రహంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆడబిడ్డను చూసుకుంటున్నారు..ఆకుపచ్చని రంగులో తల్లి విగ్రహం చూస్తుంటే ఆనందంతో ఒళ్ళు పులకరించి పోతుందన్నారు.ఇలాంటి అద్భుతమైన తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, శిల్పి కి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసి ఓర్వ లేక బీఆర్ఎస్ ధర్నాలు, దీక్షలు అంటోంది..తెలంగాణ భవన్ లో కవిత దీక్ష చేస్తున్నారు..? ఆమె దీక్ష ఎందుకు...? ప్రశ్నించారు..తెలంగాణ తల్లి విగ్రహం తనలా లేదని ఆమె దీక్ష చేస్తుందా..? నీ లాగా వజ్ర వైడూర్యాలు, కిరీటాలు, ధగధగా మెరిసే పట్టు చీరలు తెలంగాణ తల్లికి లేవని బాధ పడుతున్నావా..? అని ఒక చేతిలో లిక్కర్ బాటిల్ పెట్టి ఫామ్ హౌస్ లు, గెస్ట్ హౌస్ ల్లో తెలంగాణ తల్లి ఉన్నట్లు పెట్టాలా.? మాట్లాడేందుకు కొంచెమైనా సిగ్గుండాలన్నారు.ఏ మొహం పెట్టుకొని దీక్ష చేస్తున్నారు..?..తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారంగా ఎందుకు ప్రతిష్ఠ లేదని మీ అయ్య ఫామ్ హౌస్ ముందు దీక్ష చేయి..అమ్మను మార్చారని కేటీఆర్ అంటున్నాడు.. మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు.అమ్మ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు.. మా ముఖ్యమంత్రి అమ్మ ను గుర్తించి, సగర్వంగా సచివాలయంలో నడిబొడ్డులో ప్రతిష్ఠించారు..అమ్మకు తెలంగాణ రూపాన్ని ఇచ్చి రాష్ట్ర ప్రజల ఇలవేల్పుగా మార్చారన్నారు.కేటీఆర్ .. తెలంగాణ తల్లి అవహేళన చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు.

కనగల్ ఏపీవో తండ్రి మృతి

నవతెలంగాణ-మునుగోడు



కనగల్ ఏపీవోగా విధులు నిర్వర్తిస్తున్న సంకు హరిబాబు తండ్రి సంకు అంజయ్య మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. స్వగ్రామం మునుగోడు మండలంలోని కొంపెల్లి లో అంజయ్య భౌతికాయానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి తో పాటు ఉద్యోగులు , ఉద్యోగ సంఘాల నాయకులు ,వివిధ పార్టీల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో అదనపు డీఆర్‌డీఓ శారదా , డీపీఎం రామలింగయ్య, అరుణ్ కుమార్, మోహన్ రెడ్డి, ఏపీఎంలు యాదయ్య మైసేశ్వర్ రావు, అయోధ్య, పుల్లయ్య నరహరి, ప్రభాకర్, కృష్ణమూర్తి, శ్రీదేవి, దార్ల వీర బాబు, రామ్ ప్రసాద్, గండమల్ల యాదయ్య సిసిలు వసంత, విజయ, ప్రభాకర్, శంకర్, యాదయ్య, అంజయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ , మెడికల్ ఫార్మసిస్ట్ బొల్లు యాదగిరి , కచలాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకు లింగయ్య , పంబాల వెంకట నరసయ్య , పంబాల శంకర్ , మనోజ్ , గుంటుక కృష్ణయ్య , పెరుమాళ్ళ ప్రతాప్ , గోలి శ్రీకాంత్ కనగల్ మండలం , మునుగోడు మండలం బీవోఏలు ,తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవ తెలంగాణ-అర్వపల్లి



నాణ్యత ప్రమాణాల పాటించి రోడ్డు నిర్మాణం త్వరితగతన పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు అన్నారు. మంగళవారం ఆయన తిమ్మాపురం నుండి సంగం వరకు న నిర్మాణం జరుగుతున్న బి టి రోడ్డు బ్రిడ్జ్ పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ అభిషేక్ రెడ్డి ఇందుర్తి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కోర పెడతా అవిలయ్య బై రబోయినమహారాజు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.. మండల పరిధిలోని కొమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మందల సామేలు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పాఠశాలల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రస్తుత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను వారి యొక్క విద్యాభ్యాసం పరిశీలించారు. విద్యార్థులకు భోజనము సక్రమంగా అందించాలన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహన్ని మార్చటాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ వి ధాన్యాలను ఆ పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కా ర్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ స త్యనారాయణ, మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య,నాగిరెడ్డి, చెన్నారెడ్డి,చీ కటి శ్రీను,వల్లోజు వసంత, కుమా ర్, దేవులపల్లి అంజి, గురుమూర్తి, నారగాని వెంకన్న, గడ్డం లక్ష్మీనా రాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

12న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న తలపెట్టిన చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం పిలుపునిచ్చారు. మంగళవారం అంగన్‌వాడీలు డీడబ్ల్యూఓ, సీడీపీఓ ఆఫీసులలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహ రించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని,క్రచ్ సెంటర్స్ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, నాయకులు శాంతదేవి, పద్మనళిని ు పాల్గొన్నారు.



నల్లగొండలో..

మిర్యాలగూడ : ఈ నెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీచర్లు, హెల్పర్లు అనుమతి ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లు మంగళవారం స్థానిక సిడిపిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకురాలు పార్వతి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసమరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, టీచర్లు అరుణ, స్వరాజ్యం, లక్ష్మీ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- ఆర్డీఓ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం,భువనగిరి జిల్లా కేంద్రంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల,దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూలి ప్రజాస్వామ్య దేశంలో హక్కులకు భంగం జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు.తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యంగా ప్రభుత్వ అధికారులకు గాని హ్యూమన్ రైట్స్ వారికి గాని, పోలీసు శాఖ వారికి గాని సమాచారం అందించాలన్నారు.విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని ఏర్పరచుకోవాలని తెలిపారు.అలా ప్రశ్నించడం వలన మన హక్కులను మనం కాపాడుకో గలుగుతామన్నారు.సమాజంలో మన చుట్టుపక్కల జరిగే అన్యాయాలపై అక్రమాలపై నిలదీసి ధైర్యంగా అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు.అలాగే ప్రభుత్వం విద్యార్థుల కొరకు మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంతియాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూనే, బాధ్యతలను కూడా గుర్తించి మెలగాలని కోరారు.గత దశాబ్ద కాలంగా దేశంలో రాష్ట్రంలో,మానవ హక్కుల ఉల్లంఘనలు అనేకం జరిగాయన్నారు.డీడబ్ల్యూఓ నర్సింహారావు,సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.చెడు వ్యసనాలకు బానిసపడి తమ జీవితాలను నాశనం చేసుకోకూడదన్నారు.విద్యార్థినులు తమ ఫొటోస్ ని స్నాప్ చాట్ లో కాని,ఫేస్ బుక్‌లో కాని ఇన్స్టాగ్రామ్‌లో వేయకూడదని తెలిపారు.ఫొటోస్ వేయడం వలన హాకింగ్ కు గురై మన జీవితమే నాశనమవుతుందన్నారు. బాలలహక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కొన్ని హక్కులు కల్పించడం జరిగిందన్నారు.వాటిని మనం సక్రమంగా కాపాడుకొని జీవితంలో ముందుకువెళ్లాలని సూచించారు.అనంతరం మహాత్మాగాంధీ యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన విద్యార్థిని సైఫా నాజ్‌ను, కళాశాల టాపర్‌గా నిలిచిన సమీనా,కీర్తన,రజిని భావన, అనే విద్యార్థులను శాలువాతో సత్కరించి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్, కళాకారుడు గడ్డం సత్య నారాయణ, విద్యార్థులు విజయ్ మౌనిక,ప్రియా,మాధురి అనూష రమ్యవిష్ణు శివ ప్రసాద్ నరేందర్ పాల్గొన్నారు.

గృహ కార్మికులకు సమగ్ర చట్టాలు అమలు చేయాలి

- రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కాస అనసూర్య

నవతెలంగాణ-సూర్యాపేట



గృహ కార్మికులకు సమగ్ర చట్టాల ను అమలు చేయాలని రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ కాస అనసూర్య అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పనిచేసే యజమానుల గృహాలను పని ప్రదేశాలుగా గుర్తించాలని గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టం అమల్లోకి తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. గృహ కార్మికులుగా పనిచేస్తున్న వర్కర్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి గృహ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన విద్యా, సమానత్వ, స్వాతంత్ర్యం హక్కు లను కల్పించాలని అలాగే గృహ కార్మికులకు ఇస్ఐ, పిఎఫ్ కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. గృహ కార్మికులను కార్మికుల్లాగా గుర్తించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ కార్మికుల యునియన్ జిల్లా అధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, ఉపాధ్యక్షురాలు ఎస్,పద్మ, జిల్లా కోశాధికారి కొమ్ము రాజు నాగమ్మ, జిల్లా కార్యదర్శి శారద, నిర్మల, మల్లికా, రేణుక, రాములమ్మ, మరియమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులపాటు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు

- జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 12, 13వ తేదీలలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శినలు 2024 ఇన్స్పైర్ అవార్డ్సలను రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూల్ రెండు రోజులపాటు నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఇన్‌స్పైర్ ప్రదర్శనలు 131 , సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు 150 ప్రదర్శించనున్నట్లు, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన కోసం వివిధ బాధ్యతలను నిర్వహించడానికి 15 కమిటీలను రూపొందించామని,ఇన్‌స్పైర్‌లో పాల్గొనాల్సిన 131 పాఠశాలలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.డిసెంబర్ 12వ తేదీన ఉదయం 8 గంటలకు విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల రాయగిరికి తమ ప్రదర్శనతో పాటు ఒక విద్యార్థి, ఒక గైడ్‌టీచరు మాత్రమే హాజరుకావాలని పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సింగిల్ విండో మాజీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు ఇటీవల మంజూరైన ఇంట్లో నష్టపరిహారం తొందరగా ఇప్పించాలని కోరుతూ భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి మంగళవారం కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. గ్రామంలో ఉన్న పురాతన ఇండ్లు కూలిపోయే దశలో ఉన్నాయని,ఇండ్ల నష్ట పరిహారం త్వరగా ఇస్తే మీకు కేటాయించిన పునరావాసంలో ఇండ్లు కట్టుకుంటామని మా నిర్వాసితులయందు దయతలచి ఇండ్ల నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని కోరామన్నారు. స్పందించిన కలెక్టర్ త్వరలో అందరికి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



మానవ హక్కుల ఉల్లంఘన అత్యంత ప్రమాదకరం

- సుంకిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మానవ హక్కుల ఉల్లంఘన ఏ దేశానికైనా ప్రమాదకరమని ప్రముఖ సాహితి వేత్త కవి సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఎంజి యూనివర్సిటీలోని తెలుగు డిపార్ట్మెంట్ విద్యార్థులకు మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్త గా విచ్చేసిన సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల చరిత్రను ఒకసారి పరిశీలించినట్లయితే అనేక అనేక యుద్ధాలకు సమస్యలకు మూల కారణం మానవ హక్కుల ఉల్లంఘనే నని రాచరిక వ్యవస్థనుండి నేటి వరకు పరిశీలించినట్లయితే అణువణువున మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం తొలి రాష్ట్ర మహాసభ ఈనెల 14న మహబూబ్ నగర్ లో నిర్వహించనున్న ట్లు సంస్థ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ తెలిపారు. తదనంతరం ఆర్ట్స్ కళాశాల తెలుగు డిపార్ట్ మెంట్ విద్యార్థులు అధ్యాపకులు రచయితలు సమూహ రైటర్స్ ఫోరం రాష్ట్ర మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు అనిత, అరుణ జ్యోతి, సత్యనారాయణ రెడ్డి, నరసింహ ,జనవిజ్ఞాన వేదిక కొండల్ రెడ్డి, కందుకూరి సుదర్శన్ పాల్గొన్నారు

సర్వశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విద్యాశాఖలో సమగ్ర శిక్ష పథకంలో కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన సమ్మె పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ మాసంలో వరంగల్ జిల్లాలో ధర్నా చేస్తున్న తమకు మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిమాండ్లను నెరవేరుస్తామని పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఈ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని తెలిపారు. పిటిఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులందరికీ రీఎంగేజ్ విధానాన్ని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటరమణ, ఉపాధ్యక్షుడు బి రాంబాబు నాయక్, కోశాధికారి కే లక్ష్మీనారాయణ, కార్యదర్శి సయ్యద్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ డిమాండ్‌చేశారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఎంఆర్‌పీఎస్ మండలకమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వీడాలన్నారు. అనంతరం ఆ సంఘం మండల, మున్సిపల్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బొడ్డు శ్రావణ్, ప్రధానకార్యదర్శిగా ఎర్రగౌతమ్, ఉపాధ్యక్షునిగా చీమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షునిగా ఎర్ర శంకర్, కార్యదర్శిగా గుడ్డేటి ప్రవీణ్, సహాయకార్యదర్శి బొడ్డు గణేశ్‌తోపాటు మరికొంతమందిని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, నాయకులు బోయరామచందర్, దేవేందర్, ఊదరి వెంకటేశ్‌మహాజన్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థల పరిశీలన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తిప్పర్తి మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన క్రమంలో మంగళవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటించి పలు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వేనెంబర్ 515, 516 లో మోడల్ స్కూల్ పక్కన ఉన్న 3 ఎకరాల స్థలాన్ని పరిశీలి ంచారు. అనంతరం 827 సర్వే నెంబర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలి ంచారు. ఆ తర్వాత రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 555 556, 560 సర్వే నెంబర్లలో ఉన్న స్థలాలను ఆమె పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలు చేశారు. అనువైన స్థలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉందని, గుర్తించిన స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని తహసీల్దార్ పుష్పను ఆదేశించారు . ఆమె వెంట మండల స్పెషల్ ఆఫీసర్,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.



17 న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 17 న నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం తాటికల్ రోడ్ లోని సంఘ భవనంలో నిర్వహించడం జరుగుతుందనీ ఆ సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్ తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి సొసైటీలో సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి సభ్యుడు పాస్ ఫోటో తీసుకొని రావాలని కోరారు.

సీపీఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

- పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేపల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉందదన్నారు. ఆ పార్టీజిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గురుజ రామ చంద్రం, అర్అంజా చారి, బొల్గురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, ఈదుల భిక్షం రెడ్డి, సుదనబోయిన రమేష్, రమేష్,పల్లె యాదయ్య, బొడ్డువెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ నియంతపోకడలు నశించాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పోకడలు నశించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం ఆ పార్టీ మున్సిపాలిటీ, మండలకమిటీల ఆధ్వర్యంలో తంగడపల్లిలోని తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం కాదు ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలని డిమాండ్‌చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ సర్పంచులు ముటుకులోజు దయాకరచారి, సుర్వి మల్లేశ్‌గౌడ్, నాయకులు గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, చిన్నం బాలరాజు, తాడూరి పరమేశ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, రాంరెడ్డి, ఎమ్‌డి.మున్నాబాయి, అత్తార్‌పాషా, అస్లామ్, ముషీర్, భగవంతరెడ్డి పాల్గొన్నారు.

బలహీనవర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సాయన్నకు ఘన నివాళి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సాయన్నకు మనం ఇచ్చే అసలైన నివాళి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాటి నిజాం నిరంకుశ ఆగడాలను సాయన్న ఎదురించడంతో కొందరు దేశ్‌ముఖ్‌లు, జాగిర్దార్‌లు కుట్ర పన్ని హతమార్చారని అన్నారు. సాయన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోని తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, మహేష్‌గౌడ్, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, దొనేటి శేఖర్, సత్య ప్రకాశశాయుడు, శరక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరమ్మకు నివాళులర్పించిన చాడ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కనగల్ మండలం చిన్నమాదారంలో పిండి నర్సిరెడ్డి మాతృమూర్తి రామేశ్వరమ్మ మృతిచెందింది. మంగళవారం ఆమె మృతదేహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కట్ట శ్రీనివాస్, నాయకులు ఊర సత్యనారాయణ రెడ్డి కల్వకుంట్ల శ్రీకాంత్ రెడ్డి,అలుగుబెల్లి సైదిరెడ్డి, యర్రమద శంకర్ రెడ్డి, కంచర్ల శ్రవణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

108 వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మంగళవారం తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, నాలుగు మండలాలకు సంబంధించిన 108 నూతన వాహనాలను ఎమ్మెల్యే మందుల సామేలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ మండలాల ప్రజలకు ఏ సమయంలో ఆపద వచ్చిన 108కి ఫోన్ చేసిప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మండల నాయకులు, ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, జుమ్మిలాల్, వీరేష్, లక్ష్మయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని మామిళ్లగూడెం పాఠశాలలో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నరసింహారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు సీనయ్య మాట్లాడుతూ.. ఆయన ఉపాధ్యాయ సమస్యలు బాగా అవగాహన ఉన్న వ్యక్తి అన్నారు. నీతి నిజాయితీ నిబ్ధతగల ఉపాధ్యాయుడు అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఓటు వేసి మరొక అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాలుకే సాయిరాం డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు పాపిరెడ్డి పీవీ నరసింహారావు ఆర్ కృష్ణ పి ప్రసాద్ ఎన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయాలుగా పోలీస్‌స్టేషన్లు

- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పోలీస్‌స్టేషన్లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డితో కలిసి డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ మండల , పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడిసునీతతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సై మొదలుకొని సీఐ, ఏసీపీ వరకు ప్రతి ఒక్కరు స్థానిక శాసనసభ్యుడు బీర్ల ఐలయ్యకు తొత్తుగా మారారని, బీఆర్ఎస్ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారి యొక్క కుటిలయత్నాలను, కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలో ఉండదని,



అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారవద్దని హితవు పలికారు. రాబోయే కాలంలో ప్రజలే మీకు కఠినంగా శిక్ష వేస్తారని చెప్పారు. ఆలేరు పరిధిలోని బహదూర్ పేట లో ఎన్నారై పవన్ కుమార్ రెడ్డి చెందిన గోశాల ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తుండగా, దానిని రాత్రికి రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుని ప్రోద్భ బలంతో కూల్చివేశారన్నారు. ప్రతిపక్ష పార్టీలు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. వెంటనే బాధితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. గోశాలను కూల్చివేశారని ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ జంపాల దశరథపై,తిరిగి పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ , మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్‌చైర్మెన్ మొగలగాని మల్లేశం,వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, బీఆర్ఎస్ సభ్యులు ఆడెపు బాలస్వామి, పోరెడ్డి శ్రీనివాసు, కొలుపుల హరినాథ్,గడపాక నాగరాజు, మొరిగాడి వెంకటేష్, జంపాల దశరథ, భేతి రాములు, కర్రే అశోక్, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి,ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఆరే మల్లేశం,నాయిని రామచంద్రారెడ్డి, బీజాని బాలరాజు, రచ్చ రాం నరసయ్య, మురిగాడి అశోక్, క్రాంతి మహేందర్,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పాల్గొన్నారు.

వృద్ధులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం రూపొందించిన పథకాలను వృద్ధులకు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని జిల్లా టాస్కా అధ్యక్షకార్యదర్శులు శెట్టి బాలయ్య యాదవ్, ఎర్రగుంట వెంకటేశం అన్నారు. మంగళవారం పట్టణ పద్మశాలి సంఘం భవనం లో మండల టాస్కా అడహాక్ అధ్యక్షుడు దీకొండ జోగయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టాస్కా మండల కమిటీకి ఎన్నికలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నికున్నారు. సమావేశానికి తొలుత అడ్ హాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాగిసహదేవ్ స్వాగతం పలుకుతూ మండల టాస్కా చరిత్రలో ఇది మరచి పోలేని రోజన్నారు.వృద్ధాప్యంలో ఏర్పడుతున్న సమస్యల పరిష్కారమే టాస్కా లక్ష్యమన్నారు.

మండల టాస్కా నూతన కమిటీ

యాదగిరిగుట్ట మండల టాస్కా నూతన అధ్యక్షులుగా ముడుంబై జయమోహనాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా పులుగం చక్రపాణి, కోశాధికారిగా గంగసాని రామారావు ఎన్నికయ్యారు.అనంతరం జిల్లా నాయకత్వ సూచన మేరకు మిగిలిన పదవులకు ఏకగ్రీవంగా పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాఘవుల శశికళ, కె బాల్ నర్సయ్య ,సహాయ కార్యదర్శులుగా గుంటి యాదగిరి, సరాఫ్ బాలక్రిష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోల అంజనేయులు, జిల్లా సమన్వయకర్తగా రాగి సహదేవ్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.గోపాల్, నూకల సుధాకర్ రెడ్డి,సాంస్కృతిక కార్యదర్శి గా మేడి శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా దుస్స యాదగిరి, ఎం లక్ష్మణాచార్యులు, పి.కృష్ణయ్య, పులుగం బాల్ రాజు, ఎరుకల స్వామి ని ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ సలహాదారులుగా మొగుళ్ళ నరసింహారెడ్డి, చింతపట్ల రంగా చార్యులు, వంగపల్లి మల్లేశం, దీకొండ జోగయ్య, గంగసాని హన్మంతరావు, గడ్డమీది నారాయణగౌడ్ ఎన్నికయ్యారు.

నోముల భగత్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



- మార్కెట్ వైస్ చైర్మెన్ చంద్రశేఖర్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను మార్కెట్ వైస్ చైర్మెన్‌కలసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు.మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రు. 1 కోటి 53 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం ఒక సంవత్సర కాలంలో తిరుమలగిరి మండలం కేంద్రం నుండి ముకుందాపురం వరకు 70కోట్లు, నెల్లికల్ నుంచి నడిగడ్డ వరకు 90కోట్లు,అటవీలో 5 రహదారులకు 12కోట్లా 70లక్షలు , అదేవిధంగా గిరిజనులకు పోడుభూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇచ్చిన ఘనత కుందూరు జయవీర్ దేనని అన్నారు. మీరు కేవలం 2సం కాలంలో ఫంక్షన్ పేరుతొ పబ్బం గడిపి, సంక్షేమం మీద దృష్టి పెట్టని చరిత్ర మీదని అన్నారు. ఎమ్మెల్యే జయవీర్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదని వారి పై చేసిన వ్యాఖ్యలు రిపీట్ అయితే భవిష్యత్ లో తగిన పరిణామాలు చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి హరి నాయక్, పగడాల సైదులు, మార్కెట్ డైరెక్టర్ ఆంగోత్ పాండు నాయక్ ,మత్స్యకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ,శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, సుభాని,రాజు,గోపి, బిక్షం, సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకోవద్దు

- మాజీ ఎంపీపీ తోకల వెంకన్న



నవతెలంగాణ-చండూరు

ఎద్దేడ్చిన వ్యవసాయం .. రైతు ఏడ్చిన రాజ్యం ముందల బడదు అన్న సత్యాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల ఉసురు పోసుకోవద్దని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం చండూరులోని సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ అసమర్ధ పరిపాలన వల్ల పండగ లాంటి వ్యవసాయం దండగ మారి రైతన్నలు విలవిలలాడుతున్నారని, సన్న వడ్లకు 500 బోనస్ పేరుతో మాయ మాటలు చెప్పి పండించిన రైతులకు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కల్లాల వద్దనే ఉంచడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని అబద్ధపు మాటలు చెప్పి నేటికీ 300 రోజులు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నిట్ట నిలువునా ముంచే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రోజుకో మోసపూరిత ప్రకటన చేస్తూ రైతు రుణమాఫీలో మోసం, రైతుబంధు ఇవ్వకపోవడం, తుదకు పండించిన పంటను కూడా కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అబద్ధపు మాటలతో పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న మున్సిపల్ కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్, ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, నాయకులు గోపిడి వెంకటరెడ్డి, పిట్టా వెంకటరమణారెడ్డి, కావలి ప్రసాద్, చిరు వెళ్లి నరేష్, స్వామి, హరినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశం పరామర్శ



నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన యాతాకుల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

'పశు ఔషధ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ-కోదాడరూరల్

పశుఔషధ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన పశు ఔషధ బ్యాంక్ నకు నియోస్పార్క్ కంపెనీ విరాళంగా రూ.26733 విలువైన మందులను దక్షిణ తెలంగాణ ఏరియా మేనేజర్ చల్లా వెంకటేష్ విరాళంగా అందించి మాట్లాడారు. మూగజీవాల మందుల వ్యాపారం చేసే తమ కంపెనీకి అదే మూగజీవాలకు ఉచితంగా మందులను అందించి పశుసేవలో పాలు పంచుకునే అవకాశాన్ని ప్రాంతీయ పశువైద్యశాల కల్పించిందని, మును ముందు కూడా పశు ఆరోగ్య సేవలో ముందుంటామని కంపెనీ యజమానులు తెలిపారు. అనంతరం డాక్టర్ పెంటయ్య మాట్లాడారు. మునుముందు ఔషధాల పరిధిని దాతల సహకారంతో మరింతగా విస్తృత పరచి పశుపోషకులకు చేయూతనివ్వడం జరుగుతుందని అసిస్టెంట్ డైరెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ శ్రేయాభిలాషులు అసిస్టెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ డై శ్రీనివాస్, చంద్రకళ పాల్గొన్నారు.

దొంగిలించిన ఆటోలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దొంగిలించబడ్డ ఆటోలను ఆలేరు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న సంఘటన ఆలేరు పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది.ఏసీపీ రమేష్ కుమార్,సీఐ కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం..ఆలేరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న ,సాయి గూడెం గ్రామానికి చెందిన మద్దపాక నరేష్, ఈనెల మూడో తేదీ రాత్రి ఇంటి వద్ద ఆటోను పార్కింగ్ చేయగా, నాలుగో తేదీ తెల్లవారే సరికి ఆటో దొంగిలించబడింది. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రజినీకర్ కేసు నమోదు చేసుకొని ,స్థానిక పోలీసులచే దర్యాప్తు ప్రారంభించారు. ఆలేరు పట్టణంలో మంగళవారం బైపాస్ వద్ద చత్రపతి దాబా వద్ద అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులను పట్టుకొని విచారించగా, ఆటోలు దొంగలించినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. దొంగిలించిన రెండు ఆటోలను, దొంగతనానికి ఉపయోగించిన మరో ఆటోను



పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మూడు ఆటోలు గుర్తు తెలియని వ్యక్తులు, (మైనర్ లు, బాల నేరస్తులు) జల్సాలకు అలవాటు పడిఆటోల దొంగతనాన్ని పాల్పడినట్లు తెలిపారు. స్థానిక పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నేరస్తులను సూర్యాపేట జిల్లా కోదాడ వాసులుగా గుర్తించారు. ఆటోలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.బాల నిందితులను ఆటోలను కొనుగోలు చేసిన ముడుపు వీరబాబును కోర్టులో హాజరు పరిచారు.ఎస్సై రజినీకర్ , కానిస్టేబుల్స్ సిహెచ్ చంద్రశేఖర్, మేడి మహేష్‌లను ఏసీబీ రమేష్ కుమార్, సీఐ కొండలరావు లు అభినందించారు. ఆటో పోయిన బాధితుడు మద్దపాక నరేష్ మాట్లాడుతూ అప్పు చేసి ఆటోను కొనుగోలు చేశానని, ఫిర్యాదు చేయగానే దొంగతనాన్ని ఛేదించి ఆటోను పట్టుకున్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఏసీపీ రమేష్ చేతుల మీదుగా ఇరువురి కానిస్టేబుల్స్ సిహెచ్.చంద్రశేఖర్ , మేడి మహేష్ లని అభినందిస్తూ రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కొండలరావు, ఎస్ఐ రజనీకర్, ఎఎస్ఐ ఆంజనేయులు , కానిస్టేబుళ్లు సిహెచ్ చంద్రశేఖర్ ,మేడి మహేష్, కిరణ్, జైపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-రామన్నపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకై గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 13న ఇందిరా పార్క్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ బహిరంగ సభకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం సిఐటియు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, కార్మికుల ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రతేక స్టేటస్ కల్పించి రెండో పిఆర్సి అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఆరోగ్య భద్రత కల్పించాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ మండలఅధ్యక్షుడు గాదెఎల్లయ్య, సాలయ్య పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు



- మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నాయకులని తిట్టడం మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వం ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పట్టణకేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి సీఎం అయిన పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందువరసలో నిలిపారని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కుర్చీ గౌరవాన్ని కాపాడాలని, సీఎం స్థాయి వ్యక్తి అబద్ధాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 80 శాతం పూర్తి చేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపనులకి కాంగ్రెస్ శంకుస్థాపనలు చేస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

రేపటి నుండి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

నవ తెలంగాణ- త్రిపురారం

రెండు రోజులపాటు మండల స్థాయి క్రీడా పోటీలు త్రిపురారం ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయ కుమారి తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో సీఎం కప్ నిర్వహణ పై పీడీ, పీఈటీలతో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, విభాగాలలో క్రీడలు ఆడేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఆధారు కార్డు తో తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవి, ఎంపీవో సుధీర్ కుమార్. దీప, ఏడుకొండలు, అంజయ్య ,లలిత, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోరు బావులు నిర్మాణానికి అనుమతి తప్పనిసరి

జిల్లాభూగర్భ జల. ఉపసంచాలకులు కే.రేవతి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బోరు, బావుల నిర్మాణానికి భూగర్భ జల శాఖ అనుమతి పత్రం తప్పనిసరిగా

తీసుకోవాలని జిల్లాభూగర్భ జల ఉపసంచాలకులు కే .ంవతి. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నివాస గృహములు , వ్యవసాయ క్షేత్రాల్లో బోరు బావులు నిర్మించదలచినవారు తెలంగాణ వాల్టా ప్రకారం తహశీల్దార్ కార్యాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నివాస గృహములు , వ్యవసాయం కోసం నిర్మించిన బోరు బావుల మినహా మిగిలినవన్నీ వివరాలను భూగర్భ జల శాఖ, లో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 81850 1850679819 62055 . 99596 97870 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మధు కుటుంబానికి సీపీఐ(ఎం) నాయకుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -మునుగోడు

ఇటీవల మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ కామల్ల మధు బైక్ ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం ఆ కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ కమిటీ సభ్యులు దేవగొని రాజు, నారగోని సైదులు కలిసి నిధిని సేకరించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం ను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాపంలో ఉన్న కుటుంబానికి అన్ని తనై చూసుకోవాల్సిన కన్న కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు . ఆ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు ఉన్నారు.

సతీష్‌కు అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

బుంగ సతీష్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లా నందు నేషనల్ యూత్ వాలంటరీగా ఎంపికై ఎన్నో యువజన సంఘాలు ఏర్పాటుచేసి యువతకు మంచి సమాచారం అందిస్తూ స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో పంచశీల ఆశ్రయం మురారి , భారతీయ దళిత సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు సమనక్షర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని సతీష్ తెలిపారు.

తెలంగాణ తల్లిని అవమాన పరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని రూపురేఖలు మార్చి అవమానపరిచిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విగ్రహం తెలంగాణ తల్లిలా కాకుండా కాంగ్రెస్ తల్లిగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి శంకర్, ప్యాక్స్ చైర్మన్ పందుల యాదయ్య, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,మాజీ ఎంపిటిసి ఊరు పక్క సరిత నగేష్, వెంకటరమణారెడ్డి,గోపి,బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి లక్ష్మీ నరసింహస్వామివారి ప్రసాదం అందచేత

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయవంతంగా మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక కార్య కర్తలు కూరపాటి నరసింహారాజు, సరికొండ రుషికేశ్వర్‌రాజులు మంగళవారం లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోని స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర నాయకుడు జాజుల లింగంగౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం

నవ తెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను పక్కాగా గుర్తించి వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో ఎండీ హసీం తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఇల్లు లేని వారిని గుర్తించి వారి వివరాలను పక్కాగా ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఖాళీ స్థలం ఉంటే దానికి ఖచ్చితమైన డాక్యుమెంట్ ఉండాలని, వ్యవసాయ భూమి అయితే దానికి సంబంధించిన పట్టాదారి పాసుబుక్ మరియు అసైన్డ్ భూమి అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్ కూడా కచ్చితంగా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. అదేవిధంగా ఎలాంటి భూమి లేని వారు ఆందోళన చెందవద్దని వారికి కూడా రెండో విడతలో ప్రభుత్వం స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ మార్పు విచారకరం

నవతెలంగాణ - చండూరు



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో చేపడుతున్న తెలంగాణ తల్లి విగ్రహ మార్పు చాలా విచారకరమని మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. మంగళవారం చండూర్ మున్సిపాలిటీ కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో తెలంగాణ తల్లీ విగ్రహ మార్పు కి నిరసనగా మంగళవారం ఆ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తా లోని పాత తెలంగాణ తల్లి విగ్రహనికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇది ఒక్క దుర్మాగపుచర్య అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు విగ్రహలు మార్చడం పైన పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ప్రజా సమస్యలపై, ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమం లో చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్ , మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న , ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్ , మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్ , మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, జిల్లా నాయకులు శిరంశెట్టి శ్రీధర్ బాబు, తెలుకుంట్ల జానయ్య , తెలుకుంట్ల చంద్రశేఖర్, గండూరి నగేష్, ఇరిగి రామన్న , భూతరాజు వెంకన్న , కక్కునూరి సత్తయ్య కక్కునూరి సత్తయ్య, మహిళ మండల నాయకురాలు పెండ్యాల గీత పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో...

గట్టుప్పల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ గట్టుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాజీ ఎంపీటీసీ అవ్వారి శ్రీనివాస్ గొరిగే సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా పేర్లు మార్చుతూ చివరికి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని పెట్టడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి అశోకు ,బరిగెల లింగయ్య , పున్న కిషోర్ ,కర్నాటి అబ్బయ్య ,పున్న ఆనందు, భీమగోని యాదయ్య మలిగే లింగస్వామి పగిళ్ల సైదులు దుబ్బాక మల్లేష్ ,కట్ట స్వామి, జల్లు అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీకి బయలుదేరిన ఓబిసి డాక్టర్స్ ఫోరం ప్రతినిధులు

నవతెలంగాణ-నకిరేకల్

బీసీ ఇంటలెచువల్స్ ఫోరం చలో ఢిల్లీ బీసీ పోరు బాటలో భాగంగా ఢిల్లీలో ఈనెల 11, 12 తేదీలలో జరిగే బీసీ సమర శంఖారావం సదస్సు కు ఓబీసీ డాక్టర్స్ ఫోరం స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ బృందం మంగళవారం ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 11న దేశ రాజధాని ఢిల్లీలో జనగణనలో కుల గణన, ఇతర సామాజిక అంశాలపై జాతీయ సదస్సు, 12న జంతర్ మంతర్ వద్ద ధర్నా జరుగుతుందని తెలిపారు. ఓబీసీలు తమ హక్కుల కోసం పోరాడమే శరణ్యం అన్నారు.

విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

నవతెలంగాణ - నిడమనూరు

విద్యార్థుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థులకు కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థుల కుచలికాలం నేపథ్యంలో విద్యార్థుల కు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే సొంత నిధుల తో ఏర్పాటు చేసిన దుప్పట్లను విద్యార్థుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. బిఆరెస్ పదేడ్లు అధికారం లో ఉన్నప్పటికీ సామాన్యులకు ఒరిగింది ఏమిలేదని ఇద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో కొండా శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ విజయ్ కుమార్ పోలే రవి విశ్వనాదుల రమేష్ మేరెడ్డి వెంకట రమణ నకిరేకంటి సైదులు కోట్ల సైదులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం సరికాదన్నారు. టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో 2007 వ సంవత్సరంలోనే కవులు ,కళాకారులు , ఉద్యమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు ఉద్యమంలో ఉన్నప్పుడే, తెలంగాణ తల్లి విగ్రహం ఉన్నతంగా, ధనికురాలిగా రూపురేఖలు తీర్చిదిద్దడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యమానికి స్ఫూర్తికి నింపారన్నారు.దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పూర్తిగా పేదరాలిగా చూపిస్తూ తయారు చేశారని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కసగళ్ళ అనసూర్యమాజీ సర్పంచులు ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, కోటగిరి ఎడారి, కొలుపుల హరినాథ్,కందుల రామన్, రచరాం నరసయ్య,మొరిగడి అశోకు, కంతి మహేందర్,బీజాని బాలరాజు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజపేట: తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గొప్ప వారి సలహాతో రూపొందించిన తల్లి తెలంగాణ విగ్రహాన్ని కాంగ్రెస్ విగ్రహంగా, బతుకమ్మ లేని ఆకృతిలో రూపొందించడం తెలంగాణ ప్రజల బతుకుల్లో ఆగం చేసేందుకేనని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోగా హరినాథ్ విమర్శించారు. మంగళవారం రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని తొలి తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి భోగ హరినాథ్, మంత్రాల సుమన్,పేట నరసింహులు పేట రామస్వామి, చిగుల్ల గణేష్, మాజీ ఎంపీటీసీ లేగల శ్రీలత, చెడుదీపు అంబబాయి, పీర్లపల్లి భాను, పెద్దల రమేష్ పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాల హామీ పట్ల హర్షం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ప్రకటించడం హర్షనీయమని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కోట వీరస్వామి అన్నారు. మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెల చిత్ర పటాలకు పాలాభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ కళాకారులను గుర్తించడం పట్ల కళాకారులు ప్రభుత్వానికి రుణపడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి పాముల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక లింగయ్య, జిల్లా కోశాధికారి మహిళా విభాగం బోయిల వెంకటమ్మ, సహాయ కార్యదర్శి నెమ్మాది రమణ, జిల్లా కార్యవర్గం కోడిదల లింగమ్మ ,కంచి సరిత, పాల్గొన్నారు.

హింస వ్యతిరేక పక్షోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

సార్ప్ సచ్చంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ హింసకు వ్యతిరేకంగా మహిళలపై బాలికలపై జరిగే హింసను వ్యతిరేకించే దినోత్సవాన్ని మంగళవారం భువనగిరిలో నిర్వహించారు. సార్ప్ సచ్చంద సంస్థ అధ్యక్షురాలు డా. ప్రమీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళలపై, బాలికలపై జరిగే హింస వ్యతిరేక పక్షోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 25 నుంచి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహనా కార్యక్రమాలు గ్రామాలలో ఆటపాటల ద్వారా హింసా వ్యతిరేక దినోత్సవం చైతన్య కార్యక్రమాలు చేస్తూ డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం ముగింపు కార్యక్రమాల ద్వారా దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులు, మహిళలచే ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పాపిరెడ్డి జెండాఊపీ ర్యాలీని ప్రారంభించారు.జూనియర్ కాలేజీ,బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా నుంచి పెన్షనర్ బిల్డింగ్ వరకు సాగింది. ర్యాలీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పారాలీగల్ వాలంటీర్స్ మల్లేశం, శ్రీశైలం, డిఫెన్సు కౌన్సిల్ శంకర్, రిటైర్డ్ తహసీల్దార్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పెన్షనర్ బిల్డింగ్‌లో డా. ప్రమీల అధ్యక్షతన సఖీ కేంద్ర నిర్వాహకురాలు లావణ్య ప్రారంభించారు.ముఖ్య అతిధిగా మహిళా శిశు సంక్షేమశాఖ భువనగిరి మండల సీపీడీఓ శైలజ ,మహిళల లింగ వివక్షకోఆర్డినేటర్ డీఆర్డీఏ ఏపీడీ ఆనంద్, హింస కోసం ఎలాంటి చట్టాలు ఉన్నాయనే విషయంపై శంకర్, సుదర్శన్, శివలింగం మాట్లాడారు. పని చేసే చోట లైంగిక వేధింపులు అనే అంశాన్ని వరలక్ష్మి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సార్ప్, సఖీ సిబ్బంది, హబ్ సిబ్బంది, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిరవధిక సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, గౌరవ సలహాదారులు డి. నీలాంబరి ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనా సదస్సు

నవ తెలంగాణ- నకిరేకల్

జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ అసిఫ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మానవ హక్కుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు అక్కెనపల్లి వీరస్వామి, బి, సోమయ్య, వి.వెంకన్న, కొండ యాదగిరి, ప్రిన్సిపల్ పి. మల్లారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మా భూమి మాకు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ- కేతపల్లి

తమ భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి వారసులు నంద్యాల సరోజమ్మ, నంద్యాల వేణుధర్ రెడ్డి మంగళవారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. తన మామగారైన నంద్యాల రమణారెడ్డి పేరు మీద ఉన్న సర్వే నెంబరు 56 లో 1. 20 గుంటల భూమి 1986 నుంచి రికార్డులో ఉన్నదని ఆ భూమిని వారసులమైన తమకు తెలియకుండా అక్రమ పద్ధతిలో గ్రామానికి చెందిన వీరబోయిన లింగయ్య తండ్రి గురువయ్య పేరుమీద పట్టా నమోదు అయిందని తెలిపారు. తర్వాత ఆ భూమిని ఈనెల2న నంద్యాల వినోదమ్మ భర్త కృపాకర్ రెడ్డి పేరు మీద పట్టా చేయించారని నంద్యాల సరోజమ్మ , నంద్యాల వేణుధర్రె డ్డి లు చెప్పారన్నారు. అధికారులు స్పందించి వారి అక్రమ పట్టాను రద్దుచేసి తమ భూమిని నంద్యాల రమణారెడ్డి వారసులమైన నంద్యాల సరోజనమ్మ నంద్యాల వేణుధర్ రెడ్డి పేరుమీద పట్టా చేయాలని కోరారు.

ప్రభుత్వ ,ఆలయ భూములను సర్వే చేసిన అధికారులు

నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయభూములతో పాటు ప్రభుత్వ భూములు కబ్జా కు గురవుతున్నాయని ఆ గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మెరకు మంగళవారం ఆలయ, ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. ప్రభుత్వ భూములు, తిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన 199,200 సర్వే నెంబరు గల భూములను చిట్యాల మండల సర్వేయర్ రజనికాంత్ దేవాదాయ, ధర్మదాయ శాఖ డివిజనల్ అధికారి సుమతి సమక్షంలో డిజిటల్ సర్వేను చేశారు. తుది నివేధికను త్వరలో రెవెన్యూ అధికారులకు అందజేసి హద్దులను నిర్ణయిస్తామని సర్వేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ పోట్లపల్లి చిన్నస్వామి. ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, మండల బీజేపీ అధ్యక్షుడు పోట్లపల్లి నర్సింహ్మా గ్రామస్తులు మాచర్ల యాదగిరి. ఏర్పుల దామోదర్, ఏర్పుల రాజేష్, మోర రాములు, రైతులు పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు ఎంపికైన కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా నిర్వహించే అండర్ 14 టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సందేశి రీత్విక్, ధరావత్ ఈశ్వర్ ఎంపికైనట్లు కోచ్ సిద్దిక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన సందేశి రీత్విక్, ధరావత్ ఈశ్వర్‌లు 8 నెలలుగా కోదాడ క్రికెట్ అకాడమీలో కోచ్ షేక్ సిద్ధిఖ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు. సందేశీ రిత్విక్ జయ స్కూల్‌లో 9వ తరగతి, ధరవత్ ఈశ్వర్ హెూల్ ఫ్యామిలీ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. వీరు ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ డా కొత్తపల్లి సురేష్, చందా శ్రీను,ఖజమీయ,జబ్బర్, దర్గయ్య, సురేష్, నాయిని నాగేశ్వర్ రావు, శ్రీకాంత్, నాయిని వేంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

ఎలక్ట్రికల్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

యువ ఎలక్ట్రిషన్,ప్లంబర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పనిలో ప్లంబర్ సంబంధించిన విషయాలలో యూనియన్ ప్రకారంగా నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా సంఘానికి చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు.మండలంలో ఎలాంటి ఎలక్ట్రికల్ పనిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా ఉండాలన్నారు.యూనియన్ ఐక్యతకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్,ఉపాధ్యక్షులు సత్యం,చుక్కఅశోక్,సభ్యులు తులసిదాస్,సురపల్లి జోహార్, రవి, జంగయ్య, లింగస్వామి,గోపీ,శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-చిలుకూరు

కబడ్డీ పోటీల వలన విద్యార్థులలో ప్రతిభను గుర్తించడమే లక్ష్యంగా ఉంటుందని మండల ఎంపీడీవో గిరిబాబు మండల తాసిల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్పు పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలలో హర్షత సాధించే అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ గురవయ్య ఎం పి ఓ జగదీష్ చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయులు కైలాసపు ఏడుకొండలు అంకిరెడ్డి పంచాయతీ కార్యదర్శి జూనియర్ అసిస్టెంట్ ధర్మయ్య మల్లెపంగు శ్రీను పాల్గొన్నారు.

చివ్వెంల: విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి కె.జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులలో ప్రతిభని వెలికి తీసేందుకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయిలల్లో ఆటల పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చక్రాల సంతోష్ కుమార్, మండల పంచాయతీ అధికారి ఆడెపు దయాకర్, జెడ్పిహెచ్ఎస్ చివ్వెంల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు యాట రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి విక్రం పాల్గొన్నారు.

నేరేడుచర్ల: విద్యార్థులు విద్య తో పాటు క్రీడలలో రాణించాలని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు.క్రీడా పోటీల ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా నిర్వహించే క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పాల్గొన్నారు.

మునగాల: క్రీడలను ప్రశాంతంగా నిర్వహించేసుకోవాలని మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయిలో సిఎం కప్ క్రీడలు పోటీలు ప్రారం భమైయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా స్పో ర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ క్రీ డ్లు జరుగుతున్నాయని గుర్తు చేశాలు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఎంఇఓ వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ అజంబాబా పాల్గొన్నారు.

చింతలపాలెం: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడోత్సవాలను ప్రారంభించారని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయిలో నిల్వలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భూపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జీ ఎమ్ఈఓ శ్రీనివాస్, పిఈటి షేక్ ఉస్మాన్, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రదాన కార్యదర్శి నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, శీతరెడ్డి పాల్గొన్నారు.

పోతుల మల్లయ్యను పరామర్శించిన రవీందర్

నవ తెలంగాణ- నకిరేకల్

అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఎంఈఓ పోతుల మల్లయ్యను మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, సైదులు, పశుపతి, రఘుపతి యూసుఫ్ ఉన్నారు.

14న జాతీయ మెగా లోక్‌అదాలత్

నవతెలంగాణ - చండూరు

ఈనెల 14 న జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ వెంకన్న తెలిపారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో సిబ్బంది ఆద్వర్యంలో లోకఅదాలత్ పై అవగాహన కల్పించారు. చిన్న చిన్న కారణాలతో గొడవ పడి కేసులు పెట్టుకున్నవారు రాజీ పడడానికి ఇదో మంచి అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చింతమల్ల గోవర్ధన్‌కు సన్మానం

నవ తెలంగాణ -నకిరేకల్

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విశాఖపట్నంలో జరిగిన మనవ హక్కుల మండలి సమావేశంలో నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా మానవ హక్కుల మండలి జిల్లా చైర్మన్ చింతమల్ల గోవర్ధన్ ను సన్మానించారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం జిల్లాలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మానవ హక్కుల మండలి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు.

'ఉద్యమ చరిత్రను చెరిపే కుట్ర'

నవతెలంగాణ - నాంపల్లి

తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపేసే కుట్రలో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ మార్పు చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పును నిరసిస్తూ మంగళవారంమండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం తెలంగాణ చరిత్ర, సంస్కృతి కి వక్రభాష్యం చెబుతున్నారని, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తామని చెప్పి ఇప్పుడు లోగోలు, విగ్రహాలు మారుస్తూ మార్పంటే ఇదేనని తలపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎవరికి ఒరిగింది ఏమి లేదని, భూసేకరణ పేరుతో పేదల భూములు లాక్కుంటున్నారని, హైడ్రా పేరుతో పేదల ఇళ్ళు కూల్చివేసి వారిని రోడ్డున పడవేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కడారి శ్రీశైలం యాదవ్, పోగుల వెంకట్ రెడ్డి, నక్క చంద్రశేఖర్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బెల్లి సత్తయ్య, పచ్చిపాల రాంజనేయులు,నాయిని శేఖర్ రెడ్డి, సర్దార్, సలీం, ఋషిపాక నాగేష్,గోవర్ధన్, పచ్చిపాల ఆంజనేయులు, చింతపల్లి శ్రీను, గంజి సంజీవ, కర్నె యాదయ్య, పూల చక్రదర్ , వీరమళ్ళ బిక్షం, లింగస్వామి, ఒంటెద్దు సత్తిరెడ్డి, నాంపల్లి నాగరాజు, భాషానాయక్, మెగావత్ హనుమంతు, ఇర్గి వెంకటయ్య, దుబ్బ జనార్ధన్, అన్నెపాక ఈదయ్య, వట్టికోటి నగేష్, యాదగిరి రెడ్డి, బైరపాక ఎల్లయ్య, రేవల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -పెద్దవూర

గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఉమాదేవి తెలిపారు. మంగళవారంమండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులు, ఎంఈఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నేటినుంచి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగంలో క్రీడాకారులను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయికి పంపడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామంలోని ప్రధానోపాధ్యాయులు సెక్రటరీలు గ్రామస్థాయిలోని క్రీడాకారులను నేటినుంచి జరిగే క్రీడలలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరిరాములు, ఫిజికల్ డైరెక్టర్పాఠశాల శివరాం,శోభారాణి,మురళి, పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చొద్దు

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

నవ తెలంగాణ-దామరచర్ల

వరి కొయ్యలు కాల్చకూడదని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారందామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూమిలో ఉండే ఉపయోగకర సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు ,వానపాములు చనిపోతాయన్నారు. అనేక స్థూల సూక్ష్మ పోషకాలు నశిస్తాయని చెప్పారు. వరి కొయ్యలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా భూమికి అనేక పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని, తద్వారా నేల కాలుష్యము వాయు కాలుష్యము తగ్గి ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని చెప్పారు. అంతేకాకుండా రైతులు డీఏపీ కి బదులుగా సూటి ఎరువులైన సింగిల్ సూపర్ పాస్పేట్ , నానో డిఏపి భాస్వరాన్ని కలిగించే బ్యాక్టీరియా వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ సైదులు , రైతులు రాజేష్ రెడ్డి ,నాగిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.